VISALAANDHRA Phone 5301 ఉదయం ★★ Regd No. H. 201

విశాలాంధ్ర

703032

"విశాలాంధ్ర"
చందా వివరాలు
దినపత్రిక 12 పైసలు, ఆదివారం సంచిక 15 పైసలు

	ఏజంటుద్వారా		పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44-00	....	రు. 58-00
6 నెలలకు	22-00	....	29-00
3 నెలలకు	11-25	....	14-50
నెలకు	3-75	....	5-00

వంపటి 19 సంచిక 106] విజయవాడ 5-7-1969 శనివారం [6 పేజీలు 12 పై.

కండ్లకు రక్షణ కలిగించి వారి అందమును ఇనుమడింప చేయును
దర్బారు డాటుక
(పిష్టు)
ఉత్పత్తిదారులు రాంబీర్ అండ్ కో., బొంబాయి-4
దర్బార్ గంధం, కుంకుమ తయారు చేయువారు

సంక్షోభాన్ని మరింత తీవ్రతరంచేసే అనుచిత నిర్ణయం

ముఖ్యమంత్రి రాజీనామా విషయమై కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు తీర్మానంపై కమ్యూనిస్టు నాయకుల విమర్శ

హైదరాబాద్, జూలై 4

ముఖ్యమంత్రి రాజీనామా సమస్యపై కేంద్ర పార్లమెంటరీబోర్డు నిర్ణయం రాష్ట్రంలోని సంక్షోభాన్ని తీవ్రతరమొనర్చుతుందని, రాజకీయ వాతావరణాన్ని మరింత క్లిష్టం చేస్తుందని రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు నేడొక ప్రకటనలో తెలిపారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్, శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నేడు ఈ క్రింది ప్రకటన చేశారు.

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ నిర్ణయాలపై రిపోర్టు, ఆంధ్ర ప్రదేశ్‌లో రాజకీయపరిస్థితి, పంజాబు సమస్య కార్యవర్గంలోను, ప్రదేశ్ సమితిలోను ఖాళీగావున్న స్థానాలను భర్తీ చేయుట, ఇతరు వివరాలు ఏతెందాలో వుంటాయని శ్రీ తమ్మారెడ్డి తెలియజేశారు.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, కార్యదర్శివర్గ సభ్యులు డాక్టర్ రాజబహదూర్ గౌడ్, శాసనసభలో కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు నేడు ఈ క్రింది ప్రకటన చేశారు:

వారి ప్రకటనలో ఇలా వుంది:

కేంద్ర కాంగ్రెసు నాయకత్వం ఆంధ్ర ప్రదేశ్‌లోని యథార్థ పరిస్థితిని మొత్తంగా విస్మరించింది. ప్రస్తుతం ఇక్కడ నెలకొనివున్న శ్రీవరాహియపరిపాలన సంబంధమైన సంక్షోభం వెంబడే తోకపట్టుకు పోతున్నది.

ప్రశాంతతను పునరుద్ధరించి, రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడానికిగాను తాత్కాలికంగా రాష్ట్రపతిపాలన విధించాలని డిమాండ్ చేస్తున్న పిలుపులన్నిటినీ ప్రజల వాదనలను తోసిపుచ్చి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసులో ఏకపక్షంగా ఆదేశాలు లొంగుటం

మిగతా 2 వ పేజీలో

రెచ్చగొట్టే, అశ్లీలదోరణులను పరిత్యజించండి!

రాజధాని ప్రజలకు పుర ప్రముఖుల విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 4

ప్రస్తుతం జంట నగరాల్లో సాగుతున్న ఆందోళన సందర్భంగా ఎవరి అభిప్రాయాలు, లక్ష్యాలు ఏమైనా రెచ్చగొట్టే ప్రసంగాలకు, అశ్లీలమైన రాతలకు, వ్యక్తుల మీద, ఆస్తుల మీద దాడులకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ జంట నగరాల పురప్రముఖులు నిన్న సమావేశమై పుర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ మేల్కోటే ఇంటిపద్ద జరిగిన ఈ సమావేశానికి శ్రీ యమ్. నరసింగరావు అధ్యక్షత వహించారు.

వారి ప్రకటనలో యిలావుంది.

"తెలంగాణా, ఆంధ్ర ప్రజలమధ్య సోదర సంబంధాలను నిలబెట్టుకోవాలని వీరుకోరారు.

ఎవరికి మా లేద ఏమైనా, వారిలక్ష్యం ఏదైనా, వాటి సాధనకు గౌరవ ప్రతమైన శాంతియుత మార్గం ఎప్పుడూ వుంటుంది.

భేదాభిప్రాయం ఎవరికయినావుంటేదానిని గౌరవించాలి సహించాలి

మన ప్రజాస్వామిక వ్యవస్థ మనందరి ముందు ఆశంచుతున్న సాంస్కృతిక, రాజకీయ భద్రతత్వాన్ని ప్రస్తరించ వలసిందిగా తెలంగాణా, ఆంధ్ర ప్రజలకు మేము విజ్ఞప్తి చేస్తున్నాము."

ఈ లక్ష్యసాధనకు సమావేశానికి హాజరైనవారు శ్రీ యమ్. నరసింగరావుతో కలిసి ఒక కమిటీగా పనిచేయాలని నిర్ణయించారు.

ఈ క్రిందివారు సమావేశానికి హాజరైనారు:

శ్రీయుతులు తమ్మారెడ్డి సత్యనారాయణ, ఆరుట్ల రామచంద్రారెడ్డి, మగ్దుం మొహియుద్దీన్, డి. సి. బిందు, కోదాటి నారాయణరావు ఎ. లక్ష్మీనారాయణ, టి. ఎస్. రామారావు, సి. వి. దాశి, రామోదర్, హనియర్ రెహమాన్, యు. కేశవరావు, బదిదండ్ చౌదరి, మనోహర్‌రావు, సాక్సెనా, మగన దండ్ పేటి, నరేంద్రజీ, ఆర్. కృష్ణమూర్తి, శే. కొదండరామిరెడ్డి, వి. ఆంజనేయులు, గోరాశాస్త్రి, ఎం. ఎస్ రాజలింగం ఎం. ఎ. ఆర్. అహార్యులు, శ్రీమతులు వై. సీతాకుమారి, విమలా మేల్కోటే, ఆరుట్ల కమలాదేవి, బ్రిజ్‌రాజిగౌడ్, ఎస్. రాజ్యలక్ష్మీదేవి, సీతా దేవి, డాక్టర్ రావాడ సత్యనారాయణ, డాక్టర్ ఎస్. ఎ.

(మిగతా 2 వ పేజీలో)

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం

హైదరాబాద్, జూలై 3

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ఈ నెల 15 వ తేదీ నుంచి 18 వ తేదీవరకు గుంటూరులో జరుగుతుందని, అవసరమైతే మరొక రోజుకూడా వుండటానికి తయారుగా నట్టుగా రావాలని సమితి సహాయకార్యదర్శి శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ నేడొక ప్రకటన చేశారు.

ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ నిర్ణయాలపై రిపోర్టు, ఆంధ్ర ప్రదేశ్‌లో రాజకీయపరిస్థితి, పంజాబు సమస్య కార్యవర్గంలోను, ప్రదేశ్ సమితిలోను ఖాళీగావున్న స్థానాలను భర్తీ చేయుట, ఇతరు వివరాలు ఏతెందాలో వుంటాయని శ్రీ తమ్మారెడ్డి తెలియజేశారు.

శాంతియుత పరిస్థితి ఏర్పడితేనే అరెస్టయిన నాయకులవిడుదల

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి పత్రికా గోష్ఠి

హైదరాబాద్, జూన్ 4

శాంతియుత పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రమే డిటెన్యూచేయబడిన శాసనసభ్యులను విడుదలచేసి సమస్య పరిశీలించడం జరుగుతుందని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి అన్నారు.

పార్లమెంటరీ బోర్డు దర్శలో పాల్గొని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడకు వచ్చారు.

తన రాజీనామా ప్రస్తుతం శాసనసభ పార్టీ ముందు వున్నదని రాజీనామాపై నిర్ణయం చేయవలసివుంది శాసనసభ పార్టీయేనని పత్రికావిలేకరులతో మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ఈ రోజు సాయంత్రం ఢిల్లీనుంచి తిరిగివచ్చిన ముఖ్యమంత్రి బీగంపేట విమానాశ్రయంలో పత్రికావిలేకరులతో మాట్లాడుతూ శాసనసభ పార్టీకి సలహా యిచ్చేందుకు శ్రీ నిజలింగప్పకు, కామరాజ్‌కు పూర్తి అధికారం వుందని అన్నారు

వారిద్దరు సభ్యులను పిలిపించి కలుసుకోగల పార్టీ సమావేశానికి హాజరయ్యి, సలహా యిస్తారని ఒక ప్రశ్నకు సమాధానం

మిగతా 2 వ పేజీలో

హైకోర్టువే హేబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు

హైదరాబాద్, జూలై 4

తెలంగాణా విద్యార్థిసంఘాల పరిరక్షణ సమితి నాయకుడు శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు తరపున పెట్టిన హేబియస్ కార్పస్ రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు దరఖాస్తుచేసుకున్నది. జూలై 14 వ తేదీ శ్రీ వెంకటేశ్వరరావును కోర్టుముందు హాజరుపరచవలసిందిగా హైకోర్టు ప్రభుత్వాన్ని కోరింది.

తెలంగాణా ఆందోళన సందర్భంగా శ్రీ వెంకటేశ్వరరావును జూలై 14వ తేదీన డిటెన్ చేశారు. ఇతర తెలంగాణా నాయకులతోపాటు శ్రీ వెంకటేశ్వరరావును రాజమండ్రి జైలులో నిర్బంధంలో వుంచారు.

గత నెలలో జరిగిన ఆందోళనకు, హర్తాళ్‌కు శ్రీ వెంకటేశ్వరరావు పురికొల్పారని పోలీసు కమిషనర్ పెట్టిన చార్జిషీట్‌లో పేర్కొన్నారు.

తనను డి టెన్షన్‌లో వుంచటం రాజ్యాంగ వ్యతిరేకం, చట్ట వ్యతిరేకం అని, తన స్వస్థ, స్వతంత్రాలలో తీవ్రంగా జోక్యం చేసుకోవటం జరిగిందని పిటిషన్‌లో శ్రీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

బీహార్‌లో గవర్నర్ పాలన విధిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, జూలై 4

బీహారులో తాత్కాలికంగా రాష్ట్రపతిపాలన విధించుతూ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఉత్తర్వు జారీ చేశారు.

రాష్ట్ర శాసనసభ తాత్కాలికంగా రద్దు అవుతుంది. పరిస్థితి రెండు నెలల తరువాత సమీక్షించబడుతుంది.

ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి, తగిన పరిస్థితులు ఏర్పడితే రాష్ట్రపతి పాలన రద్దుచేయబడుతుంది.

కేంద్ర మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఈ ఉత్తర్వులు జారీచేశారు.

రాజ్యాంగంలోని 356వ నిబంధన క్రింద శ్రీ గిరి ఈ ఉత్తర్వు జారీ చేశారు.

అంతకు ముందు రాష్ట్రగవర్నర్ పంపిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ప్రత్యేక సమావేశంలో ఆమోదించింది. గవర్నరు నివేదికను ఈ నెలాఖరున సమావేశమయ్యే పార్లమెంటుకు ప్రభుత్వం అందజేస్తుంది.

రానున్న కొంది వారాలలో బీహార్‌లోని రాజకీయ పార్టీలు, వ్యక్తుల పునర్వ్యవస్థీకరణ జరిగి, రాష్ట్రంలో సుస్థిర నెలకొనవచ్చునని గవర్నర్ తన నివేదికలో అన్నారు.

[తొలివార్తలు 5 వ పేజీలో]

రాజ్యసభకు ఐక్య సంఘటన అభ్యర్థుల గెలుపు

కలకత్తా, జూలై 4.

పశ్చిమ బెంగాల్ శాసన సభనుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో ఐక్య సంఘటన 8 స్థానాలకుగాను, 5 స్థానాలను గెలుచుకున్నది.

మిగిలిన ఒక స్థానాన్ని కాంగ్రెసు పార్టీ గెలుచుకున్నది.

ఐక్యసంఘటనలోని మార్క్సిస్టుపార్టీ కి 2 స్థానాలు, కమ్యూనిస్టుపార్టీ, బంగ్లాకాంగ్రెసు, ఫార్వర్డ్‌బ్లాక్ (మార్క్సిస్టు) లకు ఒక్కొక్క స్థానం లభించాయి.

ఉప ప్రధాన మంత్రి బాన్ ఆగమనం

బాన్, జూలై 4

పశ్చిమ జర్మనీలో 5 రోజులపాటు పర్యటించేందుకు ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయి నేడిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో ఉప ప్రధానికి పశ్చిమ జర్మనీ విదేశాంగ శాఖ కార్యదర్శి స్వాగతం చెప్పారు.

శ్రీ దేశాయి పశ్చిమ జర్మనీ అధ్యక్షులు కీసింగర్, విదేశాంగ మంత్రి విల్లీ బ్రాండ్ ఆదితో చర్చలు జరుపుతారు.

జెరూసలెంఆక్రమణ యత్నాలకునిరసన

ఇజ్రాయిల్ చర్యలను అభిశంసిస్తూ భద్రతా సంఘ ఏకగ్రీవ తీర్మానం

ఐరాస, జూలై 3

జెరూసలెంను మొత్తంగా ఆక్రమించుకొనేందుకు ఇజ్రాయిల్ చేస్తున్న ప్రయత్నాలను ఐరాస భద్రతా సంఘం "తీవ్రపదజాలంతో కూడిన" తీర్మానంద్వారా నేటిరాత్రి అభిశంసించింది. వారు అక్కడ తీసుకుంటున్న చర్యలను తక్షణం విడనాడవలసిందిగా ఇజ్రాయిల్‌ను కోరింది.

తీర్మానానికి అనుకూలంగా ఓటుచేసిన నిశ్శయించారు.

మిగతా 72 దేశాలతో అమెరికాకూడా చేరింది. పాలస్తీనా ఆక్రమణకు ఇప్పటికే ఇజ్రాయిల్ తీసుకున్న చర్యలను ఉపసంహరించాలని కోరే భాగాలపై ప్రత్యేకంగా జరిగిన ఓటింగ్‌లు అమెరికా గైరుహాజరైనది.

ఈ తీర్మానంలోని అంశాలను అమలు జరిపే విషయంలో తన అభిప్రాయాలను ఏ విధమైన దాపరికం లేకుండా భద్రతా సంఘానికి తెలియచేయవలసిందిగా ఇజ్రాయిల్‌ను భద్రతా సంఘం కోరింది.

ఇజ్రాయిల్‌నుండి సంతృప్తికర ప్రత్యుత్తరం మొచ్చినా లేదా జవాబురాకపోయినా తదుపరి తీసుకోవలసిన చర్యలను పరిశీలించడానికి భద్రతాసంఘం తిరిగి సమావేశం కావాలని బ్రిటన్‌లు ఆశ్యంతరం చెప్పాయి.

పాకిస్తాన్, సెనెగల్ డాంబియాలు సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానం విన్న అర్జీ రియా, నేపాల్‌లతో కలసి అదేశాలు ప్రవేశం చేసిన మరొకటి తీర్మానం కన్నా సరళమైన పదజాలంతో వుంది.

ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరాలపై నిషేధం విధించాలని, భద్రతాసంఘం అదేశాలను అమలు జరపడానికి ఇజ్రాయిల్‌కు 30 రోజులు గడువు ఇవ్వాలని, వాటిని అమలు జరుపుటలో ఇజ్రాయిల్ విఫలమైనట్లయితే ఆర్థిక ఆంక్షలు విధించాలని ఆ మరొకటి తీర్మానంలో ప్రతిపాదించారు.

ఈ ఎనిమిదవ దేశాలకు అమెరికా, బ్రిటన్‌లు ఆశ్యంతరం చెప్పాయి.

పరీక్షా ఫలితాలు

10 వ తరగతి (యస్. యస్. సి.) పరీక్షాఫలితాలు జూలై 7వ తేదీ విశాలాంధ్ర దినపత్రికలో ప్రకటించబడతాయి. (సం.)

హైద్రాబాద్‌లో పర్యటిస్తే అవాంఛనీయ ఘటనలు

కామరాజ్, నిజలింగప్పలకు విద్యార్థుల పరోక్ష హెచ్చరిక

హైదరాబాద్, జూలై 4

అవాంఛనీయ ఘటనలు జరుగకుండా వుండేందుకు తమ హైదరాబాద్ పర్యటనను విరమించుకోవలసిందిగా తెలంగాణా విద్యార్థి కార్యాచరణ సమితి కామరాజ్, నిజలింగప్పలకు హెచ్చరిక చేసింది.

ముఖ్యమంత్రి రాజీనామాసమస్యపై పార్లమెంటరీబోర్డు చేసిన నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, పార్లమెంటరీబోర్డు తెలంగాణా ప్రజలను మోసం చేసిందని కార్యాచరణ కమిటీ పేర్కొన్నది. కార్యాచరణ కమిటీ అధ్యక్షులు శ్రీ పిల్లలమర్రి విన్న రాత్రి అరెస్టు అయినందువలన ఆయన స్థానంలో శ్రీ మధుసూదన్ రెడ్డి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.

శాసనసభాపార్టీ అభిప్రాయం నిరుపయోగం

ఎక్కువసంఖ్యలో శాసనసభ్యులుపైళ్ళలో వుంచి ముఖ్యమంత్రి రాజీనామా సమస్యపై శాసనసభాపార్టీ అభిప్రాయాన్ని తెలుసుకొనటంలో ప్రయోజనం ఏమీవుండదని తెలంగాణా కాంగ్రెసు కమిటీ కన్వీనర్ కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

9 మంది అరెస్టు

రాష్ట్ర సచివాలయం ముందు ధర్నా జరిపిన 9 మంది తెలంగాణా యస్. జి. వోలను నేడు పోలీసులు కస్టడీ కి తీసుకున్నారు.

ప్రదర్శన ప్రయత్నం విఫలం

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రదర్శన జరిపేందుకు బండ్లలో లేదా చేసిన ప్రయత్నాలనుపోలీసులు నిర్మూలించారు.

ప్రదర్శన జరిపేందుకు అనుమతి నిరాకరించటంతోపాటు, ప్రదర్శన జరిపేందుకు గుమికూడినవారిని పోలీసులు చెదరగొట్టారు.

రాష్ట్ర విభజనకు కాంగ్రెసు పార్లమెంటరీబోర్డువ్యతిరేకత

ముఖ్యమంత్రి రాజీనామాపై శాసనసభ పార్టీ నిర్ణయం చేస్తుందని ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 3

ఆంధ్రప్రదేశ్ విభజనను కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నేడు వ్యతిరేకించింది.

ఆంధ్రప్రదేశ్‌తోసహా ప్రస్తుతంవున్న భాషా ప్రయుక్త రాష్ట్రాల విభజన కూడదని నిర్ణయించింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా సమస్యపై రాష్ట్ర శాసనసభాపార్టీ అభిప్రాయాలు తెలుసుకొనడానికి హైదరాబాద్ వెళ్ళవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు నిజలింగప్ప, పార్లమెంటు సభ్యులు శ్రీ కామరాజ్‌ను నియమించింది.

రాష్ట్ర శాసనసభ పార్టీ నిర్ణయం తుది నిర్ణయమని తిరిగి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం కావలసిన అవసరంలేదని తాము భావిస్తున్నట్లు బోర్డు నిర్ణయాలను పత్రికల వారికి వివరించిన శ్రీ నిజలింగప్ప చెప్పారు.

జూలై 6 న జరిగే రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ సమావేశానికి హాజరయ్యేందుకు శ్రీ నిజలింగప్ప, 5 వ తేదీన హైదరాబాదు చేరుకొంటారు.

శ్రీ కామరాజ్, శ్రీ నిజలింగప్పతో గాని లేదా జూలై 6న గాని హైదరాబాదుకు వస్తారు.

హింసాయుత చర్యలకు పాల్పడవద్దనీ, శాంతియుతపరిస్థితులను నెలకొల్పవలసిందనీ ప్రజలకు కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు విజ్ఞప్తిచేసింది.

శ్రీ నిజలింగప్ప కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు చేసిన నిర్ణయాలన్ని ఒక ప్రకటనను పత్రికల వారి యెదుట చదివారు. ఇలా చదవడం మామూలు పద్ధతికాదు.

పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ అయన శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామా ఆమోదించవలసింది కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు కాదనీ, ఆయన్ను ఎన్నిక చేసిన రాష్ట్ర శాసనసభపార్టీ అని అన్నారు.

పరిస్థితినిబట్టి శాసన సభాపార్టీకి సలహా యివ్వవలసిందిగా తనకు కామరాజుకు పూర్తి అధికారాలు యిచ్చారని తెలిపారు.

శాసన సభాపార్టీ నిర్ణయం తిరుగు లేదనీ తిరిగి మరో బోర్డు సమావేశం జరుపవలసిరాదని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి రేపు హైదరాబాద్ రానున్నారు.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు ప్రకటన పూర్తి పాఠం యిలా వుంది:

కేంద్ర పార్లమెంటరీ బోర్డు తెలంగాణా సమస్యకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించింది ఈ వివాదంలోని మౌలిక సమస్యకు సంబంధించి ప్రస్తుత భాషా సయుక్త రాష్ట్రాలను కదలించే సమస్యే లేదు.

జూలై 6 న సమావేశంఅయ్యే రాష్ట్ర కాంగ్రెసు శాసనసభ పార్టీ అభిప్రాయాలు తెలుసుకొనేందుకు సలహా యిచ్చేందుకు కాంగ్రెస్ అధ్యక్షులు నిజలింగప్ప, కామరాజ్‌లు హైదరాబాద్ వెళతారు.

ఇది యిలా వుండగా, ఎలాంటి హింసాయుత చర్యలకు పాల్పడవద్దని, శాంతిని నెలకొల్పవలసిం ని మేము ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతాలకు చెందిన ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

యు. యస్. ఐ. విలేకరి యింకా యిలా ప్రశ్నించాడు:

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ బ్రహ్మానందరెడ్డివల్ల విశ్వాసం ప్రకటించినా తెలంగాణా సమస్యకు రాజకీయ పరిష్కారమార్గం కనుగొనేందుకు నిజలింగప్పకు, కామరాజ్‌లకు అనుమతి యివ్వలేదెందుకు?

ఆంధ్ర ప్రదేశ్ ప్రయోజనాల దృష్ట్యా యిలా చేయవచ్చునని తెలుస్తున్నది. ఎవరో కొంతమంది దుండగులు మిగతా రాష్ట్రంలో అత్యధిక సంఖ్యాకులను అమోదయోగ్యమైన పరిష్కారమార్గం కనుగొనడానికి వీలుకి బోర్డు అనుమతి యిచ్చింది.

కాబట్టే రాష్ట్రపతి పాలనను నిరాకరించింది.

కేంద్రనాయకత్వం లిద్దరూ తెలంగాణా వారే

[మిగతా 2 వ పేజీలో]

ఆదివారం సంచికలో

— ఆంధ్ర తెలంగాణా ఐక్యతకు పురాదులు వేసిన కొమర్రాజు లక్ష్మణ రాయని మహత్తర కృషి
— ప్రత్యేక తెలంగాణా వాదం వెనుకగల శక్తులు
— రవాణా శాస్త్రము - భారతీయ నగరాలు
— భారత విప్లవ వీరుల గాథలు
— అమృతసర్ స్వర్ణ దేవాలయం — పర్యటనానుభవాలు
— సోవియట్ ప్రజల దృష్టిలో గాంధీజీ
— రక్తం స్రవించిన రోజు - మహాపాలి మేలుకొలుపు — గేయాలు
— సిద్ధాన్న వీధులు, చిత్రసీమ వగైరా

వెలువడింది!

ప్రగతి
పవిత్రవారపత్రిక

11-7-69 సంచిక

లోపల:
నవలలు: ఈడెచ్చిన కోరికలు
హరికిషన్,
సమత వాసిరెడ్డి సీతాదేవి.
కథలు: యర్రగుంట్ల సూర్యనారాయణమూర్తి; కొనకళ్ళ వెంకటరత్నం; బి. శ్రీరామ్ రెడ్డి; మంజుశ్రీ; ఇందుకూరి మురళి గార్ల కథలు.
ఇంకా: కవిత, వ్యాసాలు. చిన్నారి లోకం, సినిమా మొదలగు శీర్షికలతో వెలువడింది.

ది వెస్టు గోదావరి అసోసియేటెడ్ మర్చంట్సు ఛాంబరు (రిజిస్టర్డు) ఏలూరు

సిల్వర్ జూబ్లీ మహాసభ

జూలై 5, 6 తేదీలలో ఏలూరులో

5వ తారీఖున రాష్ట్ర వర్తకుల విధాయి నిర్ణయక సభ
శ్రీ దాసవి కన్యకాపరమేశ్వరీ సత్రమందు.

6వ తారీఖున మహాసభ : Y.M.H.A. హాలులోనందు.

అధ్యక్షులు : శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు, (M.P. & అఖిల భారత కాంగ్రెసు కార్యదర్శి).

సభా ప్రారంభకులు : శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, (M.P. ఏలూరు).
శ్రీ బి.ఎస్.మూర్తి, (Central Health Minister, ఢిల్లీ)
సావనీర్ రిలీజ్ చేయుదురు.

స్వాతంత్ర్యము లభించి 20 సంవత్సరములు మించినా ప్రజాస్వామ్య పరిపాలనలో వర్తకుల బాధలు తీరలేదు.

శాశ్వత నివారణ, పట్టణముల అనుసరణలో ఇక్కట్లు సత్వర వర్తకాభివృద్ధి, తద్వారా దేశ ఆర్థికాభివృద్ధి మహాసభ ఏకైక లక్ష్యము.

5 వ తేదీన విధ పట్టణములు. పెద్దల అధ్యక్షతన చర్చించి తీర్మానములు ప్యాసు చేయబడును. రాష్ట్ర వర్తకులు, వర్తక ప్రముఖులు ఎల్లరూ పచ్చేసి సభను జయప్రద మొనర్చ ప్రార్థన.

ఏలూరు.
23.6.69.

సెక్రెట్రీ రాజా,
ప్రెసిడెంటు.

పొగాకు అభివృద్ధి కేంద్ర పథకం

1969-70లో త్వరితం చేయటానికి నిర్ణయం

బెంగుళూరు, జూలై 3

పొగాకుసంబంధ ముఖ్యరాష్ట్రాలైన ఆంధ్ర ప్రదేశ్, మైసూరు, గుజరాత్, తమిళనాడులలో కేంద్రం ఆధ్వర్యాన నిర్వహింపబడే పొగాకు అభివృద్ధి పథకం 1969-70 లో మాటికి నూరుపాళ్లు కేంద్ర సహాయంతో కొనసాగుతుంది.

ఈపథకంక్రింద పైనతెలుపబడిన రాష్ట్రాల్లో అదనంగా 7,500 ఎకరాలు పొగాకు సాగులోకి తెస్తారు. గత సంవత్సరాలలో 17,433 ఎకరాలు సాగులోకితెచ్చారు. భారతీయపొగాకు అభివృద్ధి కౌన్సిల్ నాల్గవ సమావేశంలో నేడు ఈ విషయం వెల్లడైంది.

1968-69 లో ఎగుమతికి తగిన పొగాకు ఉత్పత్తి కేంద్ర ఆధ్వర్యానగల పథకం క్రింద ఎంత పెరిగిందో సమావేశంలో సమీక్షించారు.

ఈ పథకం క్రింద వ్యాపకపు నిర్మాణం, వాపుల త్రవ్వకం, విత్తనాల సరఫరా, తెగులు నివారణకు మందులు, తదితర అవసరమైన సహాయం లభిస్తుంది.

1969-70 లో రైతులకు పై సౌకర్యాలు కల్పించే నిమిత్తం అప్పులు, సబ్సిడీలు క్రింద నిధులను త్వరితంగా పంచాలని ఆయా రాష్ట్రప్రభుత్వాలకు కౌన్సిల్ కోరింది.

1968-69 లో ఆంధ్ర, తమిళనాడు రాష్ట్రాలలో నిర్ణయించిన లక్ష్యాంకన్నా ఉత్పత్తి జరిగిందని తెలియజేయబడింది. పొగాకు అమ్ముడుపోనందువల్ల రైతులకు కల్గుతున్న ఇబ్బందులు కూడా సమావేశంలో చర్చకు వచ్చాయి.

పొగాకు విరివిగా పండుతున్న రాష్ట్రాలలో మార్కెటింగ్ సౌకర్యాల సమస్యపై చర్చలు జరిగాయి. పొగాకు మార్కెటింగ్‌ను సహకార పద్ధతులపై ప్రభుత్వం ప్రోత్సహించాలని, పొగాకు గ్రేడింగ్‌కు ఇత్తడివాడనే ప్రోత్సహం చాలని, వినియోగదారు చెల్లించే ధరలో సమాన వాటా ఉత్పత్తిదారునికి లభించేందుకు వేలంద్వారా అమ్మే ఏర్పాట్లు వుండాలని కౌన్సిల్ నిర్ణయించింది. ప్రస్తుతమున్న మార్కెటింగ్ సౌకర్యాలను కూడా కౌన్సిల్ సమీక్షించింది.

సమావేశానికి కౌన్సిల్ అధ్యక్షులు శ్రీ ముత్యాలరావు అధ్యక్షత వహించారు. ఇంకా కేంద్రప్రభుత్వ అధికారులు, ఉత్పత్తిదారులు, వ్యాపారులు, ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సమైక్యతా సదస్సు

జూలై 6 న ఖమ్మంలో

విజయవాడ, జూలై 4

ఖమ్మం మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ సిహెచ్. లక్ష్మీనరసయ్య అధ్యక్షతన ఈ నెల 6 వ తేదీన ఖమ్మంలో ఆంధ్ర ప్రదేశ్ సమైక్యత పరిశీలన సదస్సు జరుగుతుంది.

రాష్ట్రకమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ కార్యదర్శి శ్రీ మోటూరి హనుమంతరావు, ఖమ్మంబార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ మాదిరాజు రామకృష్ణారావు, జాతీయసభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, సర్వోదయ నాయకులు శ్రీ గోరా, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ గుంటూరు భాస్కయ్య, రాష్ట్ర కిసాన్ సభాధ్యక్షులు శ్రీ ఉద్దరాజు రామం, జాతీయ మండలిసభ్యులు శ్రీ నండూరి ప్రభాకరావులు సదస్సులో ప్రసంగిస్తారు.

సదస్సులో పాల్గొనవలసిందిగా మహాకవి శ్రీ శ్రీ కి, ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు శ్రీ రావి నారాయణరెడ్డికి, పట్టాభి ఇతర నాయకులకు కూడా ఆహ్వానాలు పంపబడ్డాయి.

జనసంఘ్‌తో ఎస్. ఎస్. పి. పొత్తు

బీహార్‌లో

పాట్నా, జూలై 3

బీహార్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసేందుకు జనసంఘ్‌తో ఎస్.ఎస్.పి. కొత్తగా పొత్తుపెట్టుకునేందుకు సిద్ధంగా వున్నది.

జనసంఘ్ భాగస్వామిగావున్న ప్రభుత్వంలో తమపార్టీ వుండుందనీ, అందుకు కనీస ఉమ్మడి ఎజండా ప్రభుత్వానికి మార్గదర్శకంగా వుండటమే ఒక షరతు అని పార్టీ అధ్యక్షులు శ్రీ ఉపేంద్రనాథ్‌వర్మా నేడు యిక్కడ పత్రికలవారితో అన్నారు.

రాష్ట్రపతి పాలన విధింపును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ మిశ్రమ మంత్రి వర్గాన్ని తమ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోను బలపరిచేదని ఆయన అన్నారు.

ఎస్. ఎస్. పి. కి కమ్యూనిస్టుపార్టీ మద్దతు

బీహార్‌లో కాంగ్రెసేతర ప్రజాస్వామ్య మంత్రివర్గం ఏర్పాటుపై ఎస్. ఎస్. పి. చేసిన ప్రతిపాదనను బీహార్ కమ్యూనిస్టు పార్టి కార్యనిర్వాహక వర్గం మద్దతును ప్రకటించింది.

జాతీయకంగా కాదనసభను సమ్మెంచు చేయాలని గవర్నర్ చేసిన సిఫారసులను కార్యదర్శివర్గం వ్యతిరేకించింది.

ప్రత్తిపాడు సమితి ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం

గుంటూరు, జూలై 4

గుంటూరుజిల్లా ప్రత్తిపాడుసమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఈనెల 29 వ తేదీన గుంటూరులో శ్రీ డి. జానన్నాదరావు అధ్యక్షతన జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ వి. నరసింహం కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. దీర్ఘ అనంతరం నివేదిక ఆమోదింపబడింది.

జిల్లా ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కృష్ణమూర్తి జిల్లా రాష్ట్ర ఉద్యమాన్ని గురించి గంటసేపు విజయవాడలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయాలను గురించి ఉపన్యసించారు. జిల్లాఅధ్యక్షులు శ్రీవి జేవన్ కూడా స్థానిక సమస్యలపై మాట్లాడారు. శ్రీమతి సరస్వతి సమావేశంలో మాట్లాడుతూ కొఠారి కమిషన్ సిఫార్సులను ఉపాధ్యాయులకు అమలు పరచాలని, ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని, రిక్రూట్‌మెంటు ఆపాలని, సబ్సిడీ విరమణ వయస్సు 60 సంవత్సరాలుండాలని సమావేశం తీర్మానించింది.

ఈమని సమితి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం

ఈమని సమితి ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ కార్యవర్గ సమావేశం ఎలిమెంటరీ పాఠశాలయందు గతనెల 22 వ తేదీన శ్రీ వి. జాన్ ప్రసాదరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ ఎస్. ఎ. ఎలీస్ కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సమితి ఉపాధ్యాయులకు కంటిన్‌జెన్సీలు తగ్గించినందుకు సమావేశం అసమ్మతి ప్రకటించింది

బి.డి.వో. వద్దకు రాయబారం

శ్రీ వి. జాన్ ప్రసాదరావు, శ్రీ లతీఫ్, శ్రీ నాగభూషణంలతో కూడిన ఉపాధ్యాయ ప్రతినిధి వర్గం సమితి బి డి వో. వద్దకు రాయబారం వెళ్ళింది.

వివిధ సమస్యలను బి డి వో.తో చర్చించగా బి. డి వో. వారి కోర్కెలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు.

ఢిల్లీ పోలీసు దుస్తుల్లో మార్పు

న్యూఢిల్లీ, జూలై 4

ఢిల్లీ పోలీసుల యూనిఫారమ్‌లో నేటి నుండి గణనీయమైన మార్పు వచ్చింది.

అర్ధశతాబ్దంగా వారు ధరిస్తున్న పగడి, కుర్తా, నిక్కరు, మోటు బూట్లు మాయమై వాటి స్థానానికి ఖాకీ పాంట్లు, షర్టులు, డిటాచ్‌డుబూట్లూ అక్రమిస్తున్నాయి.

ఢిల్లీ పోలీసులు యికముందు కాస్త దర్జా నీయంగావుంటారని ఢిల్లీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ బిష్ట్ అభిప్రాయపడ్డారు.

ఫ్రాన్సు విదేశీ వాణిజ్యం లోటు

పారిస్, జూలై 4

ఫ్రాన్సులో గత సంవత్సరం లో 13.8410 లక్షల ఫ్రాంకుల విదేశీ వాణిజ్యం లోటు వున్నట్లు గత రాత్రి అధికార రీత్యా ప్రకటింపబడింది.

ఫ్రాన్సులో సంవత్సర మొదటి భాగంలో సమ్మెలు జరగడం, రాజకీయ అస్థిరత ఏర్పడడంవల్ల, దేశ ఆర్థికవ్యవస్థ కుంటుపడింది. అప్పుడు ఫ్రాన్సుకు 3.2020 లక్షల ఫ్రాంకుల విదేశీ వాణిజ్యం లోటువుంది.

సంవత్సరం రెండవ భాగంలో లోటు 11.7120 లక్షల ఫ్రాంకులను చేరుకుంది.

మార్క్సిస్టులకు కరుణానిధి హెచ్చరిక

మద్రాసు, జూలై 3

తంజావూరు జిల్లాలోని జమీందార్లు, వ్యవసాయ కార్మికుల మధ్య వైషమ్యాలను రెచ్చగొడ్డుదుమ్ము సృష్టించినదో ప్రభుత్వం పీకివేయగా వుండి పోదని మార్క్సిస్టుపార్టీకి తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు హెచ్చరిక చేశారు.

మార్క్సిస్టుల దర్యాప్తు మూలంగా ఉత్పన్నమయ్యే అనావరణాన్ని అణచేయడం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

తంజావూరులో ట్రాక్టర్ల వాడకాన్ని వ్యతిరేకిస్తున్న మార్క్సిస్టు తుంగను పత్రికా విలేకరులు ఆయనదృష్టికి తీసుకరగా వెన్మణి గ్రామంలో మార్క్సిస్టు నాయకులు శ్రీ రామమూర్తి చేసిన ప్రసంగం హరిజనులను భూస్వాములు పైకి ఉసికొల్పేవిధంగా వున్నదనీ ట్రాక్టర్ల వాడకాన్ని ఆయన వ్యతిరేకించారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈచర్యలు మూలంగా జిల్లాలో శాంతికి భంగం కలుగుతుందని అన్నారు.

రైలు పట్టాలపై బైఠాయింపు

తెలంగాణా ఆందోళనకారులచే

హైదరాబాద్, జూలై 4

దక్షిణ మధ్యరైల్వేకు చెందిన సికింద్రాబాద్ - భద్రాచలం రైలు మార్గంలోని మునుపాక-అలంపురం రోడ్డు స్టేషన్ మధ్య ఒక ప్యాసింజరు రైలుబండిని తెలంగాణా ఆందోళనా కారులు నిన్న నిలిపివేశారు.

ఒక రైల్వే గేట్‌మన్‌ను కాళ్ళూ చేతులు కట్టేసి, సిగ్నల్ వెర్లను త్రెంచి, రైల్వే గేటును ధ్వంసం చేయడం ద్వారా వారు రైలు నాపారు.

రైలుబండిలోని గార్డు గేటు కావలాదాడు కర్రను విసిరిన తర్వాత రైలు ముందుకు సాగిపోయింది.

విద్యార్థి ఆందోళనకారులు లొలారం సబ్వేస్ స్టేషను వద్ద, హసన్‌పర్తి, వంగవల్లి స్టేషన్ల వద్ద రైలు పట్టాలపై బైఠాయించి ఓర్గుల్ స్టేషన్‌లో రైలుబండ్లను రెండేసి గంటలు ఆపుచేశారు.

హసన్‌పర్తి-కాజీపేటలమధ్య రైలుపట్టాల తొలగింపు

హైదరాబాద్, జూలై 4

హసన్‌పర్తి-కాజీపేట స్టేషన్లమధ్య పని చేస్తున్న కొంతమంది కూలీలను చుట్టుముట్టి సుమారు 200 మంది తెలంగాణా ఆందోళన కారులు 160 అడుగుల మేర రైలుపట్టాలను తొలగించివేశారని రైల్వే అధికార ప్రతినిధులు నిన్న యిక్కడ చెప్పారు.

ఏడ్ ప్లేట్లను, బోల్టులను, నట్లను తొలగించి ఆందోళనకారులు రైలు పట్టాలను ఎత్తుబోయారని తెలుస్తోంది ఒక కార్మికుడు హసన్‌పర్తి స్టేషనుకు పరుగుపోయి, యీ వర్తమానాన్ని అందజేశాడు.

పరిణామంగా ఆ భాగంలో రైళ్ళ రాకపోకలు కుంటు పడ్డాయి.

సమ్మె కొనసాగిస్తామని తెలంగాణా ఎన్. జి. ఓ. ల హెచ్చరిక

హైదరాబాద్, జూలై 4

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేస్తానన్న హామీనిస్తూ తక్షణం రాష్ట్రపతి పాలనను విరమింప పోయినట్లయితే, గత 24 రోజులుగా సమ్మె చేస్తున్న యన్. జి. వోలు జూలై 6 నుండి తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తారని తెలంగాణా ఎన్. జి ఓ యూనియన్ నేతలు ప్రకటనలో హెచ్చరించింది.

సమ్మె పరిణామాలు, పలువురు ఆంధ్ర ప్రాంత ఉద్యోగులు సెలవుపెట్టి వెళ్ళిపోయినందునూ, సెక్రటేరియట్‌లో పని దాదాపు స్తంభించి పోయిందనినూ ప్రకటన పేర్కొంది.

తెలంగాణావాదులచే పిక్షెట్లు తొలగింపు

శ్రీరామనగర్, వనపర్తి-స్టేషన్‌ల మధ్య

హైదరాబాద్, జూలై 4

సికింద్రాబాద్. భద్రాచలం సెక్షన్‌లోని శ్రీరామనగర్- వనపర్తి స్టేషన్లమధ్య పిక్షెట్లను తెలంగాణావాదులు గతరాత్రి తొలగించివేశారని రైలుపట్టాలపై పెద్దపెద్ద కొండ రాళ్ళను అడ్డంగా పెట్టారని రైల్వే అధికారులు నేడొక ప్రకటన చేశారు.

దీని వల్ల సికింద్రాబాద్ - బెంగుళూర్, బెంగుళూర్ - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ల 90 నిముషాలు ఆగిపోవల్సి వచ్చింది

హసన్‌పర్తి, కాజీపేట స్టేషన్‌ల మధ్య నిన్న తెలంగాణా వాదులు ఒక రైలుపట్టాలు పీకేశారు. తరువాత ఆ రైలుమార్గాన్ని పునరుద్ధరించడం జరిగింది.

గతనెల 28 వ తేదీన రెండు వందల మంది ఆందోళనకారులు విట్టగూడా రైల్వే స్టేషన్‌పై దాడిచేసి పట్టుకుపోయిన రెండు తుపాకులను పోలీసులుస్వాధీనపర్చుకున్నారు.

మరో విద్యార్థి నాయకుని అరెస్టు

హైదరాబాద్, జూలై 4

మరో విద్యార్థి నాయకుడు శ్రీ ఎస్. గోవర్‌ను నేటి ఉదయం ఇక్కడ ప్రివెంటివ్ డిటెన్షన్ పట్టం క్రింద అరెస్టు చేసినట్లు పోలీసువర్గాలు తెలిపాయి.

దక్షిణభారతంలో డి. డి. ఆర్. వాణిజ్య ప్రతినిధిగా కృషిచేసి పదవీ విరమణ చేస్తున్న శ్రీ ఎకే గౌరవార్థం జరిగిన విందు ప్రధాన అతిథి ఎడమవైపు నిలబడ్డారు.

రు.4.5 కోట్ల జర్మనీ గోధుమ దిగుమతి

ఉభయ దేశాల మధ్య ఒప్పందం

న్యూఢిల్లీ, జూలై 4

ఈ సంవత్సరానికి 64 వేల టన్నుల గోధుమ సప్లయి చేయటానికి పశ్చిమ జర్మనీ అంగీకరించింది.

ఈ ఒప్పందంపై ఈ రోజు ఢిల్లీలో సంతకాలు జరిగాయి ఈ గోధుమ విలువ రు. 4.5 కోట్లు వుంటుంది.

ఇంతక్రితం నిలిపిన మరో ఒప్పందం క్రింద 28 వేల టన్నుల గోధుమ సప్లయికి దాన్ ప్రభుత్వం సమ్మతించింది.

పనులు చేయనిచోట్ల పన్నులు వసూలు చేసే హక్కులేదు

మద్రాసు హైకోర్టు తీర్పు

మద్రాసు, జూలై 4

నీటి సరఫరా, మురుగు నీటి పారుదల సౌకర్యాలు కల్గించే పని ప్రాంతంలో మునిసిపల్ కార్పొరేషనుకు పన్నులు చెల్లించవలసిన అవసరం లేదని పట్టణ హామీలం ప్రాంతవాసి ఒకరు పెట్టికొన్న దరఖాస్తుపై తీర్పు చెప్పుతూ మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, మరో న్యాయమూర్తి శ్రీ కె. ఎస్. మునిస్వామి నేడు తీర్పు చెప్పారు.

ఏ ప్రజాసంక్షేమ కార్యక్రమాలూ, పరిపాలనలూ యివ్వబడినప్పుడు వాటివల్ల అమలుజరపటానికి ఉద్దేశింపబడ్డాయని తలచాలిగాని చేతులు ముడుచుకుని కూర్చోవాలికి కాదని న్యాయమూర్తులు తమ తీర్పులో చెప్పారు.

ఆర్థిక నిధానాలపై ఎ. ఐ. సి. సి. లో స్పష్టమైన తీర్మానం

చంద్రశేఖర్ డిమాండ్

న్యూఢిల్లీ, జూలై 3

వచ్చే బెంగుళూరు ఎ. ఐ. సి. సి సమావేశంలో ఆర్థికవిధానాలపై స్పష్టమైనతీర్మానం చేసే విషయమై, పరిశీలించాలని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నిజలింగప్పను పార్లమెంటు సభ్యులు శ్రీ చంద్రశేఖర్ కోరారు.

దేశఆర్థిక సాంఘిక స్వరూపాన్ని మార్చాలనే ఉద్దేశంతో యీ తీర్మానం చేయాలని ఆయన కోరారు.

వ్యవసాయం, శిశు సంక్షేమం, యితర సమస్యల మీదే తీర్మానం చేస్తే దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య ఆర్థిక విషయాలపై బెంగుళూరు సమావేశంలో తీర్మానించవలసిన అవసరముందని ఆయన ఒక లేఖలో నిజలింగప్పకు తెలిపారు.

వ్యవసాయ రంగంలో ప్రధాన సమస్య నిరుద్యోగం, అని ఆయన అన్నారు. వ్యవసాయకార్మికుల జీవితపరిస్థితి దుర్భరంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

ధనిక భూస్వాములకు పేద రైతాంగానికి మధ్య పెరుగుతున్న అగాధం దేశంలో అశాంతికి కారణ భూతమౌతున్నదని ఆయన స్పష్టం చేశారు.

వ్యవసాయంపై దర్యాప్తు చేసినప్పటికీ, భూదానం ఆదివారణ, లక్ష పరిశ్రమలను ప్రాధాన్యత సమస్యపై తప్పనిసరిగా చర్చించాలని ఆయన అన్నారు.

ఇతర విధానాలలో కూడా కొన్ని అంశాలను మార్చాలని ఆయన అన్నారు.

దేశాన్ని ప్రధానంగా ఎదుర్కొంటున్న ఆర్థికసమస్యపై నిర్ణయాలు లేకుండా కాంగ్రెస్‌పార్టీ పునరుజ్జీవంచేయడం కష్టసాధ్యం, నిష్ప్రయోజనమే ఆయన అన్నారు. దోపిడీ చేయబడుతున్న వర్గాల బాధలను గమనించి దాటిని నివారించవలసివుందే ఏపార్టీయైనా దేశంలో రాణించగలదని ఆయన అన్నారు. దేశంలో మాటలున్న ఆర్థిక సాంఘిక పరిస్థితులను అందరూ పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విధానంలో మన పార్టీ విధానమైతే పార్టీలో అసంతృప్తి ఏర్పడి పార్లమెంటరీ ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదకారి కాగలదని ఆయన హెచ్చరించారు.

వరద బాధితుల సహాయార్థం పాత బట్టలు సేకరించాలని సికింద్రాబాదు లైన్స్ క్లబ్ తీర్మానించింది.

నగర ప్రముఖుల ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మన్నాన్, రవబుద్దీన్ ఖాన్, వి. ఎస్. ఖాన్, పై జయరామారావు.

స్వామి రామానందతీర్థ ఆ సమావేశానికి సందేశం పంపారు.

రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై జరిగిన చర్చలో శ్రీ ఎం. నరసింగరావు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ రావాట సత్యనారాయణ, కోదండ రామిరెడ్డి మగన్‌లాల్ పేది, పండిత నరేంద్రజీ బ్రదీలాల్ చౌదరి గోరాశాస్త్రి (ఆంధ్ర భూమి సంపాదకులు శ్రీమతి బ్రిజ్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

హింసాయుత చర్యలకు, వ్యక్తులకు, ఆస్తులకు నష్టం జరగడాన్ని నివారించాలని వక్తలు తెలిపారు. మహిళలకు మర్యాద నివ్వడాన్ని ప్రత్యేకించి పేర్కొన్నారు.

రామానంద తీర్థ హర్షం

బోర్డు నిర్ణయంపట్ల

హైదరాబాద్, జూలై 4

ప్రస్తుత మున్న రాష్ట్రపతి పాలనను రద్దుచేసి రాష్ట్రాలను కాంగ్రెస్‌పార్లమెంటరీ బోర్డు ప్రకటించిన వ్యతిరేకతను సర్వోదయ నాయకుడు స్వామీరామానంద తీర్థ నేడిక్కడ హర్షించారు.

బోర్డుచేసిన నిర్ణయం దేశప్రయోజనాలకు అనుగుణమైన ఎదుటోచిన నిర్ణయమని స్వామీజీ పేర్కొన్నారు.

తెలంగాణా ఆందోళనకారులు చేస్తున్న ఆగడాలు నానాటికీ పెచ్చుమీరి శాంతిభద్రతలకు ముప్పుగా తయారవటం పట్ల విచారం సూచకంగాను, ఆత్మపరిశుద్ధికి గాను స్వామీజీ ఆదివారం అయిదు రోజుల పాటు నిరాహారదీక్ష వహించిన విషయం పాఠకులకు గుర్తుండే వుంటుంది.

హైదరాబాద్‌ను మూడు భాగాలుచేసి ఆంధ్ర, మహారాష్ట్ర మైసూరు ప్రత్యేక రాష్ట్రాల్లో కలపాలని స్వామీజీ ఉద్యమం లేవదీసిన విషయంకూడా పాఠకులకు విదితమే.

ముఖ్యమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

మిస్టర్ ముఖ్యమంత్రి తెలియచేశారు.

ఇతరవిషయాలను చెప్పేందుకు ముఖ్యమంత్రి నిరాకరించారు. నేనేదైనా చెప్పదలచుకుంటే పార్టీ సమావేశాలలోనే చెప్పుతాను అని ఆయన అన్నారు.

ఆరెస్సయిస్ జాతీయసభ్యుడిని విచారణచేసి ప్రతిపాదన ఎదైనావున్నదా అని ప్రశ్నించగా ఆ ప్రశ్న ప్రస్తుతం ఉత్పన్నమవలేదని, శాంతియుత పరిస్థితి ఏర్పడినప్పుడే ఆ విషయం పరిశీలించటం జరుగుతుందని అన్నారు.

రాజకీయ ఏర్పాట్ల విషయమై ప్రస్తావించగా సమయం వచ్చినప్పుడు వాటిని భద్రంగా పరిశీలించవలసివుంటుంది అని ముఖ్యమంత్రి తెలియచేశారు.

ముఖ్యమంత్రితోపాటు యితర మంత్రులు శ్రీ పి. వి. నరసింహారావు, పి తిమ్మారెడ్డి, కె. వి. నరసింగరావు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నంలు కూడా ఇక్కడకు వచ్చారు.

లోక్‌సభ సభ్యులు డాక్టర్ చేంగొల్లు, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ, శ్రీమతి యశోద రెడ్డిలు కూడా అదే విమానంలో యిక్కడకు వచ్చారు.

కేంద్ర నాయకులతో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 4

హైదరాబాద్‌కు వచ్చేముందు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి; కేంద్ర నాయకులతో చర్చలు జరిపారు.

శ్రీ రెడ్డి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ, కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీనిజలింగప్ప, శ్రీ కామరాజ్ హోంమంత్రి శ్రీ వై. బి. చవాన్‌లను కలుసుకుని చర్చలు జరిపారు.

సోవియట్ నాయకుల రుమేనియా పర్యటన రద్దు

బుఖారెస్టు, జూలై 4

ఈనెల మధ్య భాగంలో అధికార పోర్వాలో ఉపేనిమూడో పర్యటించడానికి తాత్కాలికంగా నిర్ణయించిన సోవియట్ నాయకులు తమ ప్రయత్నాలను విరమించినట్టు గత రాత్రి ఇక్కడకు అధికారయుతంగా తెలియవచ్చింది.

మాస్కోలో మాత్రం ఈ వార్త దృవీకరించబడిందని తెలుస్తోంది.

యుగోస్లావియాలో పర్యటన జరుగుతుందని అధికార ప్రకటన జరగకపోవడం వల్ల పర్యటన రద్దు చేసినట్టు అధికారయుతంగా ప్రకటించ లేదు.

ఇంజనీరింగ్ జౌళి పరిశ్రమ కార్మికుల సమ్మె

జైపూర్‌లో

జైపూర్, జూలై 4

కేంద్ర వేతన సంఘం అవార్డులను జైపూర్‌లోని ఇంజనీరింగ్, జౌళి పరిశ్రమ కార్మికులు నేడు తాంధవంగా సమ్మె జరిపారు.

జౌళి పరిశ్రమలో ఐ.ఎన్.టి.యు.సి., ఎ ఐ టి.యు.సి.ల సంయుక్తంగా సమ్మెకు పిలుపు ఇచ్చాయి. ఇంజనీరింగ్ పరిశ్రమలో వివిధ కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపు ఇచ్చాయి.

అధికారభాషగా ఇంగ్లీషుకు స్వస్తి

పాకిస్తాన్ సైనిక ప్రభుత్వ యోచన

కరాచీ జూలై 4

పాకిస్తాన్‌లో అధికార భాషగా వున్న ఇంగ్లీషుకు స్వస్తిచెప్పడానికి, క్రిస్టియన్ మిషనరీ పాఠశాలలను జాతీయం చేయడానికి సైనిక ప్రభుత్వం యోచిస్తుంది.

జాతీయ విద్యా విధానంలో నూతన పద్ధతులు ప్రవేశపెట్టడానికి సైనిక ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు చేస్తూ పాకిస్తాన్‌లో మతరహిత లౌకిక శక్తులు బలపడుతూ ఉండేందుకని ఈ పాఠశాలలను జాతీయం చేసేందుకు నిర్ణయించింది

ప్రతిపాదనలను గమనించే నిమిత్తం ఈ ప్రతిపాదనలు కరపత్రాల రూపంలో ప్రజలకు పంచబడతాయి.

బ్రిటిష్ కాల లోవున్న విద్యా విధానం ఇంకాకొనసాగుతున్నందుకుపై సైనికప్రభుత్వం విమర్శించింది.

కచ్ - రాజ్ సరిహద్దు నిర్ధారణ

పత్రాలపై సంతకాలు

న్యూఢిల్లీ జూలై 4

అంతర్జాతీయ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కచ్-రాన్ సరిహద్దు నిర్ధారణకు సంబంధించిన పత్రాలు, పటాలపై నేడిక్కడ భారత - పాకిస్తాన్ అధికారులు సంతకాలు చేశారు.

ధారవ విదేశాంగశాఖ కార్యదర్శి కేవల్ సింగ్, పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి యూసఫ్‌లు నేడు ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చలలో సంతకాలు చేశారని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

నిజాంసాగర్ కాల్వ ఉద్యోగుల సత్యాగ్రహం

నిజామాబాద్, జూలై 4

తమడిమాండ్ల సాధనకై నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టు కాల్వ సిబ్బంది సత్యాగ్రహం సన్నాహాలు జరుపుకున్నారు.

1958 సంవత్సరంలో ప్రభుత్వం తీసిన ఉత్తర్వు ప్రకారం యివ్వబడిన హోలీ డేలు, ప్రాజెక్టు నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టు కాల్వ ఉద్యోగులు గత 10 సంవత్సరాలు శాంతియుతంగా ఆందోళన జరుపుతున్నారు.

బకాయిలు చెల్లించేందుకు అధికారులు, మంత్రులు హామీలు యిచ్చినప్పటికీ, సమస్యను యింతవరకు పరిష్కరించలేదు.

ప్రభుత్వ ఉత్తర్వు అమలు పరచటంలో జరిగిన జాప్యంవలన తెలంగాణా ఉద్యోగులకు అన్యాయం జరిగింది. తెలంగాణా ఉద్యోగుల సమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించటం జరుగుతుందని ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఈ సందర్భంగా జరిగిన విశేష వ్యత్యాసాన్ని ప్రభుత్వ ఉద్యోగం ఏమిటో అర్థమవుతుందని యిక్కడ ఉద్యోగులు పేర్కొంటున్నారు.

ములుగుతాలూకాలో పోలీసుల అత్యాచారాలపై మెమోరాండం

హైదరాబాద్, జూలై 4

వరంగల్‌జిల్లా ములుగు తాలూకాలోని వెంకటాపురం, జంగలపల్లి, నర్సాపురం, గ్రామాలలో పోలీసుల అత్యాచారాలను తెలియచేస్తూ రాష్ట్ర కమ్యూనిస్టుసమితి కార్యదర్శివల్ల సభ్యులు శ్రీ రాజబహదూర్‌గౌడ్, వరంగల్‌జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ కొండపల్లి గోపాలరావులు ఈ నెల 2 వ తేదీన పోలీసుఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అత్యజనరామకు ఒక మెమోరాండంను సమర్పించారు.

నక్సలైట్ల అణచివేత పేరుతో పోలీసులు స్థానిక భూస్వాములను సంతృప్తి పరిచేందుకు అమాయక ప్రజలపై దాడులు జరుపుతున్నారని వారు శ్రీ ఆత్మజయరామకు తెలియచేశారు.

సాధారణ రైతులను అరెస్టుచేయటం, హింసించడంవలన పంటనష్టం జరుగుతున్నాయి. వరంగల్‌జిల్లా కమ్యూనిస్టుసమితి సభ్యులు శ్రీ యల్. వెంకట్రాచయ్యను ములుగునగరం గ్రామంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అరెస్టుచేసి ములుగు రోడ్డుపై ఇష్టానుసారం పోలీసు బూటుకాలితో తన్నినట్టు తెలిపారు

స్థానిక భూస్వాముల దౌర్జన్యానికి గురవుతున్న రైతులు గ్రామాలు వదలి పట్టణాలకు వస్తున్నారని అని నాయకులు ఇన్‌స్పెక్టర్ జనరల్‌కు తెలియచేశారు.

కొంతమంది ధనిక భూస్వాములు నక్సలైట్లకు ఒకవైపున ధనం యిస్తూ, తమకు వ్యతిరేక వర్గానికి చెందిన పేద ప్రజలను అరెస్టు చేసేందుకు పోలీసులను రెచ్చగొడుతున్నారని వారు పేర్కొన్నారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీ కార్యకర్తలను నక్సలైట్లతో కలసి గందరగోళపరచడాన్ని ఉత్తర్వులు జారీచేయగలరని ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలియజేశారు. పోలీసుల అత్యాచారాలపై విచారణ జరిపించవలసిన పోయింపజేస్తారు. పోలీసుల కార్యకలాపాలను పరిశీలించేందుకు తాను ఒకసారి ములుగు ప్రాంతంలో స్వయంగా పర్యటిస్తానని అన్నారు.

కవికొండల మృతి

గుంటూరు, జూలై 4

ప్రముఖ కవి శ్రీ కవికొండల వెంకట్రావు నేడు సాయంత్రం 6 గంటలకు ఇక్కడ కన్నుమూశారు.

శ్రీ కవికొండల రాజమండ్రిలో అధ్యాపకులుగా పనిచేశారు. ఆయన వయస్సు 77 సంవత్సరాలు.

"కవికొండలనం" యింకా అనేక కావ్యాలు గేయాలను శ్రీ వెంకట్రావు రచించారు.

ఉద్యోగుల నాయకునిపై అభియోగం

హైదరాబాద్, జూలై 4

నాలుగవ తరగతి సచివాలయ ఉద్యోగుల కార్యాలయ శ్రీ మహబూబ్ అలీపై సమ్మెచేస్తున్న ఎస్. జి. ఓ. లలో నలుగురు నేడు దాడిచేసి తీవ్రంగా కొట్టారు.

శ్రీ మహబూబ్ అలీ తెలంగాణా ఎస్. జి. వో. ల సమ్మెను వ్యతిరేకిస్తున్న వారిలో ఒకరు.

విశాలాంధ్ర

1969 జూలై 5 శనివారం

అలీన విధానం

ఇండోనేషియాలో ప్రధాని ఇందిరాగాంధీ పర్యటనద్వారా అలీన విధాన పునరుద్ఘాటన జరిగింది.

ఏ సైనిక కూటమిలోను చేరక, శాంతియుత సహజీవన సూత్రానికి కట్టుబడి, భారత - ఇండోనేషియా దేశాలు ప్రపంచ శాంతి స్థాపనకు కృషి చేస్తాయని సంయుక్త ప్రకటనలో పేర్కొనబడ్డది.

పంచశీల సూత్ర ప్రవచన, మొట్ట మొదటగా జరిగింది. 1955 లో ఇండోనేషియాలోని బాండుంగ్ నగరంలో నెహ్రూ, సోకర్నో, చౌ-ఎన్-లైలు అందులో ప్రధానపాత్ర నిర్వహించారు.

నాటినుండి నేటికి ఎన్నో మార్పులు జరిగాయి ఇండోనేషియాలో సుకర్నో పదవీ భ్రష్టుడైనాడు. సైనిక కుట్ర జరిగింది. కమ్యూనిస్టులపై గారుణ హత్యాకాండ అమలు జరిగింది. ఇప్పటికీ సాగుతున్నది. జనరల్ సుహర్తో నూతన అధ్యక్షుడైనాడు, సైనిక కూటములలో ఇండోనేషియా సభ్య దేశం కాకపోయినప్పటికీ, అమెరికావైపు మొగ్గు ఎక్కువైంది.

భారతదేశం స్థూలంగా అలీన విధానానికే కట్టుబడి ఉన్నా, అనేక సందర్భాలలో, సామ్రాజ్యవాదులపట్ల అవసరమైన కరుకుతనం ప్రదర్శించటంలేదు. వియత్నాం సమస్యపై ఇది పదే పదే వ్యక్తమైంది.

1955 మహాసభలో పాల్గొన్న మరో పెద్ద రాజ్యం. చైనా. పంచశీల సూత్రాలకు ఆనాడు భాగస్వామి. ఆ సూత్రాలన్నిటినీ నేడు భగ్నంచేసి, పొరుగు రాజ్యాలలో కల్లోలాలు రేపి, ప్రపంచ వ్యాపితంగానే విచ్ఛిన్నకరపాత్ర వహించి, జాతీయ దురహంకార ప్రధాన రాజ్యంగా తయారైంది. సోవియట్ వ్యతిరేకత చైనా వైదేశిక విధానంలో నేడు మూలసూత్రమైంది.

ఇన్ని జరిగినా గత 14 సంవత్సరాలలో, మొత్తం మీద సామ్రాజ్యవాదం ఎన్నో చావుదెబ్బలు తిన్నది. జాతీయ విముక్తి ఉద్యమం ముందుకుసాగింది, వియత్నాం ప్రజల వీరోచిత పోరాటం ఇందుకు ప్రధానకారణం.

వియత్నాం రంగంలో అమెరికా కొంత వెనకడుగువేసినా సరికొత్త కుట్రలు సాగిస్తూనే ఉంది. ఈ కుట్రలను ఓడించేందుకు వియత్నాం ప్రజల పోరాటానికి అండదండలు ప్రదర్శిస్తూ యావత్ప్రపంచం సమీక్షితం కావలసి ఉంది. ఈ సందర్భంలోనే అలీనరాజ్యాలు తమ బాధ్యతను నిర్వహించవలసి వుంది.

బెల్గ్రేడ్‌లో జూలై 8 న జరిగే అలీన రాజ్యాల సన్నాహక మహాసభకు ఈ సందర్భంలో ప్రత్యేక ప్రాధాన్యమున్నది.

ఇటీవల మాస్కోలో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల మహాసభ, సామ్రాజ్య వ్యతిరేక ఐక్యకార్యాచరణకై పిలుపిచ్చింది. అందుకుగాను, త్వరలో, సామ్రాజ్య వ్యతిరేక పార్టీల, శక్తుల, ప్రభుత్వాల మహాసభను జరపాలని కూడా నిర్ణయించింది.

బెల్గ్రేడ్ సన్నాహక మహాసభ, ఈ సమైక్యతా కృషిలో భాగంగానే కొనసాగుతుందని ఆశించుదాం.

ఇండియా, ఇండోనేషియా, బర్మా, పాకిస్తాన్, అఫ్గనిస్తాన్ లాంటి దేశాలన్నీ, 20 సంవత్సరాల క్రితం మాత్రమే సామ్రాజ్యవాదుల ప్రత్యక్ష పరోక్షపాలన నుండి విముక్తి చెందిన దేశాలు. ఇట్టి దేశాలు అలీన విధానం ద్వారానే ముందుకు సాగగలవు.

సామ్రాజ్యవాదులు ఇందుకు ఎన్నో అవరోధాలు కల్పిస్తున్నారు. భారత పాకిస్తాన్ల మధ్య అరని కలహాన్ని సృష్టించి, పాకిస్తాన్‌ను సైనిక కూటములలో సభ్యురాలుగాచేసి, ఉభయ దేశాల మధ్య ఘర్షణల సృష్టికి సామ్రాజ్యవాదులు చేసిన యత్నాలను ఈ సందర్భంలో గుర్తుచేసుకోవటం అవసరం.

మరోకవైపున చైనా కూడా ఇట్టి విభేదాలను రెచ్చగొట్టటంతో ఆసియా దేశాల సమస్య మరింత జటిలమౌతున్నది.

భారత పాకిస్తాన్లు తమ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సుహర్తో - ఇందిరాగాంధీల సంయుక్త ప్రకటన పేర్కొనటం ఈ సందర్భంలో గమనార్హం.

భారత అలీన విధానంలో ఇటీవల కాలంలో కొరవ చాలా తగ్గిపోయింది. స్వరూపం మాత్రం ఉంది. ఆలోటును పూర్తి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

త్వరలో అమెరికా అధ్యక్షులు నిక్సన్ ఆసియా దేశాలలో పర్యటించనున్నారు. భారతదేశమూ రానున్నారు. ఆర్థికసహాయం పేరుతో కొత్త షరతులు విధించే ఒత్తిడి జరిగితీరుతుంది,

సమర్థవంతంగా ఈ ఒత్తిడిని నిరోధించ గలిగితేనే, భారత ప్రభుత్వం అలీన విధానానికి కట్టుబడివున్నట్లు దాఖలా.

పాకిస్తాన్ రాజకీయ పక్షాల అనైక్యతతో

1956 నాట రాజ్యాంగానికి కొత్త మెరుగులు : యాహ్యాఖాన్ పథకం

ప్రెసిడెంటు యాహ్యాఖాన్ తనకు విశ్వసనీయంగా ఉన్న పెట్టుబడిదారీ వర్గీకులద్వారా నూతన రాజ్యాంగ వ్యవస్థ సన్నాహాలను గురించి కరాచీ ప్రచారం చేస్తున్నారు. లాహోరు, రావల్పిండిల్లో ఉన్న పెద్ద ఇంగ్లీషు పత్రికలు సైనిక పాలనానికారి 1958 లో ప్రెసిడెంటు అయూబ్‌ఖాన్ రద్దు చేసిన 1956 రాజ్యాంగాన్ని దరిదాపుగా పోలివుంటే కొత్త రాజ్యాంగ పట్టం యొక్క రూపురేఖలనుగురించి చురుగా ఆలోచిస్తూన్నదని ప్రత్యేక శీర్షికలతో ప్రకటించాయి

అంటే ఈ రాజ్యాంగ పట్టం ఉదిమెపుగులు దిద్దుకుంటూన్నదన్నీ ప్రెసిడెంటుయాహ్యాఖాన్ కొద్దికాలంలోనే వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులతో ఒక రౌండు చర్చలు సమావేశం విలువపోతున్నారని ఈ వార్తలు సూచిస్తున్నాయి.

గడచిన నెలల్లో యాహ్యాఖాన్ రాజకీయ నాయకులతో సంభాషణలు సాగించినప్పుడు తెలుసు ముఖ్యాంశాల మీద సాధారణ అంగీకారం కుదిరింది. 1) పరోక్ష ఓటింగుతో నేరుగా ఎన్నికలు జరపటం. (2) పార్లమెంటరీ ప్రభుత్వాన్నేర్పాటు చేయటం. అయితే ముఖ్యమైనదాలనమస్యల పై అభిప్రాయభేదాలు పొడచూపాయి వాటిని గురించి ఇప్పటికీ ఏకాభిప్రాయం కుదరలేదు.

రాజకీయ నాయకులమధ్య ప్రస్తుతమున్న అనైక్యతను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షాలచేత తన రాజ్యాంగ పథకాన్ని ఒప్పించేందుకు తగిన వాతావరణాన్ని యాహ్యాఖాన్ సన్నద్ధం చేస్తున్నారు ఇతని వ్యవహారం ఇప్పటికి కొంతవరకు సఫలమైనట్లుంది. ఎట్టిమ పాకిస్తాన్ రాజకీయ నాయకులు అత్యధికులుగా తన పథకాన్ని బలపరుస్తున్నారని అంటున్నారు.

ప్రస్తుతం తయారౌతున్న కొత్తరాజ్యాంగం పార్లమెంటులో ఎన్ని కలను గ్యారంటీ చేస్తుందనీ, జనాభా ప్రాతిపదికమీద ప్రాతినిధ్యమూ, పాకిస్తాన్ ఏకత్వమూ, రాష్ట్ర స్వయంపాలనయొక్క పరిధులూ మొదలైన వివాదగ్రస్త సమస్యలను వదలి వేస్తుందనీ, భావించ బడుతున్నది.

రాజకీయ పార్టీలమధ్య అనైక్యత

రాజకీయ పార్టీల మధ్య ఐక్యత లేకపోవడం యాహ్యాఖాన్ కువుమోగకరం. దేశంలో ఎన్నికలు జరపడానికి వాతావరణం ఇంకా సుముఖం లేదనే సాకుతో ఆతను తన కుచ్ఛితమైన వన్నుగడలను సాగించడానికి అవకాశం దొరుకుతున్నది. ప్రెసిడెంటు యాహ్యాఖాన్ కుట్రలకు అధికార దాహం కల రాజకీయ నాయకులు ఎగా ఉన్నారనేది స్పష్టమే.

ప్రెసిడెంటు యాహ్యాఖాన్ యొక్క ఎత్తుగడలయొక్క లోగుట్టు ఎమాదాన్ని గ్రహించిన కొందరు విజ్ఞులైన నాయకులు ఆందోళన చెందుతున్నారు. తమ విచారనను కూడా ప్రకటించారు. వీరు వివాదగ్రస్త విషయాలన్నిటిమీదా రెచ్చరెండం నిర్వహించాలని ప్రతిపాదిస్తున్నారు.

మౌలానా భసానీ తాను యాహ్యాఖాన్ తయారు చేస్తున్న రాజ్యాంగాన్ని ఆమోదించబోననీ సంపూర్ణంగా నూతనమైన రాజ్యాంగం కావాలనీ స్పష్టం చేశారు. కాని ఆ కొత్త రాజ్యాంగం తన అవగాహన ప్రకారం ఎట్లా ఉండాలో మాత్రం వివరించలేదు.

భుట్టో - భసానీ వైరుధ్యాలు

ఈ సందర్భంలో కొత్త రాజ్యాంగం స్వరూప సమస్యమీద మౌలానా భసానీకి భుట్టోకూ మధ్య అభిప్రాయ భేదాలేర్పడ్డవనీ ఇద్దరిమధ్యా చీరికవచ్చి నట్లుహూగోస్తున్నది. మౌలానాభసానీ 1956 రాజ్యాంగాన్ని సంపూర్ణంగా తిరస్కరిస్తున్నారు. జె. ఏ. భుట్టో "కొన్ని అల్పమైన మార్పులతో 1956 పట్టాన్ని పునఃప్రతిష్ఠ చేయవచ్చును" అని అభిప్రాయపడుతున్నారు.

ఇటీవల ప్రకాశవంతమైన కాలంలో ఈ నాయకులిద్దరూ అసంతృప్తిగా కనబడుతూ, విచ్ఛిన్నకర వర్గాలు సాగించినందున తీవ్రంగా విమర్శించడం వారేగా

శ్రీ తపన్‌దాస్

ఒకరోజు, జనాభా ప్రాతిపదికపై ప్రాతినిధ్యం. ప్రాంతీయ స్వయంపాలన ప్రతిపత్తి యీమూడు సమస్యలమీదా తమ నాయకులిద్దరూ పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

మౌలానా భసానీ యీ సమస్యలు ముందుగా తేల్చాలని పట్టుబడుతూంటే, భుట్టోమట్టుకు చూహ్యాఖాన్ కోరికనే అంగీకరిస్తున్నారు. ఈ సందర్భంలో భసానీ షేక్ ముజిబుర్ రహమాన్‌తోనూ, పాకిస్తాన్‌లోని యితర వామపక్ష నాయకులతోనూ సంప్రదించుతున్నారు.

తూర్పుపాకిస్తాన్ సంఖ్యాధిక్యం ఎక్కువగా వుండటంవల్ల రాగల నూతన పార్లమెంటులో మెజారిటీ సీట్లు తూర్పుపాకిస్తాన్‌కే పోవాలని భుట్టో అంటున్నారు కాని, భసానీకి యీ వాదన తప్పుగా అవుపడుతూంది. స్వయంపాలనాధికార ప్రతిపత్తి సమస్య రాగల పార్లమెంటు నిర్ణయానికి వదలరాదని అంటున్నారు. ఈ సమస్య తేలేల్లులేదు ఇలాంటి వాగ్దానాలివరకెన్నో చేశారు. కాని ఎన్నుకొనబడిన ప్రతినిధులెన్నడూ వాటిని అమలుపరచినవాళ్ళుకారు అని భసానీ అంటున్నారు.

యాహ్యాఖానూ - పరేపాకిస్తానూ

ఏకంగాఉన్న పాకిస్తాన్ రాజ్యాన్ని విభాగాలు చేయడం యాహ్యాఖాన్‌కు ఇష్టం లేకపోవడానికి కారణాలు అందరం యెరిగినవే. ఎట్టిమ పాకిస్తాన్‌లో యాహ్యాఖాన్‌పాలన పూర్వపు అయూబ్ ప్రభుత్వం అనుసరించి అపజయం పొందిన దారుడు మూత నాటకమాడుతూంది. ఈ కొత్త నియంత ప్రజల యొక్క ప్రజాతంత్ర హక్కుల నిర్మూలనలో అయూబ్‌కన్నా ఎక్కువ నీతి భాహ్యమైన పద్ధతుల్లో మిలిటరీని ఉపయోగించడంలో నేర్పరి.

ప్రకారం ఎట్లా ఉండాలో మాత్రం వివరించలేదు.

భుట్టో - భసానీ వైరుధ్యాలు

ఈ సందర్భంలో కొత్త రాజ్యాంగం స్వరూప సమస్యమీద మౌలానా భసానీకి భుట్టోకూ మధ్య అభిప్రాయ భేదాలేర్పడ్డవనీ ఇద్దరిమధ్యా చీరికవచ్చి నట్లుహూగోస్తున్నది. మౌలానాభసానీ 1956 రాజ్యాంగాన్ని సంపూర్ణంగా తిరస్కరిస్తున్నారు. జె. ఏ. భుట్టో "కొన్ని అల్పమైన మార్పులతో 1956 పట్టాన్ని పునఃప్రతిష్ఠ చేయవచ్చును" అని అభిప్రాయపడుతున్నారు.

ఇటీవల ప్రకాశవంతమైన కాలంలో ఈ నాయకులిద్దరూ అసంతృప్తిగా కనబడుతూ, విచ్ఛిన్నకర వర్గాలు సాగించినందున తీవ్రంగా విమర్శించడం వారేగా

శ్రీ తపన్‌దాస్

ఒకరోజు, జనాభా ప్రాతిపదికపై ప్రాతినిధ్యం. ప్రాంతీయ స్వయంపాలనా ప్రతిపత్తి యీమూడు సమస్యలమీదా తమ నాయకులిద్దరూ పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

మౌలానా భసానీ యీ సమస్యలు ముందుగా తేల్చాలని పట్టుబడుతూంటే, భుట్టోమట్టుకు చూహ్యాఖాన్ కోరికనే అంగీకరిస్తున్నారు. ఈ సందర్భంలో భసానీ షేక్ ముజిబుర్ రహమాన్‌తోనూ, పాకిస్తాన్‌లోని యితర వామపక్ష నాయకులతోనూ సంప్రదించుతున్నారు.

తూర్పుపాకిస్తాన్ సంఖ్యాధిక్యం ఎక్కువగా వుండటంవల్ల రాగల నూతన పార్లమెంటులో మెజారిటీ సీట్లు తూర్పుపాకిస్తాన్‌కే పోవాలని భుట్టో అంటున్నారు కాని, భసానీకి యీ వాదన తప్పుగా అవుపడుతూంది. స్వయంపాలనాధికార ప్రతిపత్తి సమస్య రాగల పార్లమెంటు నిర్ణయానికి వదలరాదని అంటున్నారు. ఈ సమస్య తేలేల్లులేదు ఇలాంటి వాగ్దానాలివరకెన్నో చేశారు. కాని ఎన్నుకొనబడిన ప్రతినిధులెన్నడూ వాటిని అమలుపరచినవాళ్ళుకారు అని భసానీ అంటున్నారు.

యాహ్యాఖానూ - పరేపాకిస్తానూ

ఏకంగాఉన్న పాకిస్తాన్ రాజ్యాన్ని విభాగాలు చేయడం యాహ్యాఖాన్‌కు ఇష్టం లేకపోవడానికి కారణాలు అందరం యెరిగినవే. ఎట్టిమ పాకిస్తాన్ రాజకీయ నాయకులు అత్యధికులుగా ఈ అభిప్రాయంతోనే ఉన్నారు. పాకిస్తానును విభాగాలుగా చేస్తే ఎట్టిమపాకిస్తాన్ మీదనే తమ ఎట్టుతప్పిపోతుంది. సింధు, బలూచి, వాయవ్య సరిహద్దు రాష్ట్రాలు మైనారిటీ శక్తుల వత్తిడికి తట్టుకోలేవు.

ఈ ప్రాంతాల ప్రజలు ఎల్లప్పుడూ వివక్షతకు గురయినారు వస్తారు. తప్పనిసరిగా వీరి ఉద్యమానికి తూర్పు పాకిస్తానీ ప్రజలందరి యొక్క అండదండలూ సమకూరుతాయి. స్వయంపాలనప్రతిపత్తి ముందుగా ఆమోదించేట్లయితే ఈ మైనారిటీ రాష్ట్ర నాయకులు, తూర్పు పాకిస్తాన్ ప్రతినిధులతో కలసి రాగల పార్లమెంటులోనూ ప్రభుత్వంలోను అధిక సంఖ్యాకులౌతారు

యం. యం. ముర్షెద్

ఈలోగా మిగిలిన రాజకీయ నాయకుల అభిప్రాయాలు తెలుసుకుంటే పాకిస్తాన్‌లో రాజకీయ వాతావరణం ఎలా ఉన్నదో గ్రహించవచ్చును.

యం. యం. ముర్షెద్ పాకిస్తాన్ సుప్రీంకోర్టు లిక్విడేటర్, ఇటీవల రాజకీయ రంగంలో కొచ్చినవాడు. ఒకప్పుడు ఐక్య ప్రతిపక్షం తరపున ప్రెసిడెంటు అభ్యర్థి గావాలని ఆశపడ్డవాడుకూడా. పాకిస్తాన్ జనాభాలో అత్యధిక భాగం పేదరైతులు కాబట్టి మూడు ఎకరాలుగాని లేక ఐదెకరాలుగాని ఎక్కువగానున్న భూకమతాలమీద భూమిపన్నును రద్దుచేస్తే పేదరైతులను కొంతమేరకు తగ్గుపుచి ప్రభుత్వాదాయానికి పెద్దరోటూ రాదు అని అభిప్రాయం ప్రకటించాడు. దేశంలో కార్మికుల దైన్యస్థితిగురించి మాట్లాడుతూ కనీస జీవన వృత్తిని గ్యారంటీచేస్తూ పట్టం తీసారనీ, ఆ పట్టుకిందట రూపొందించిన స్థానిక అవసరాలకనుగుణంగా వర్తింపచేయడానికి వీలైన మెసులుబాటు ఉండాలనీ అంటాడు అంటే పట్టుకింద నిబంధనలుచేసే అధికారాన్ని వికేంద్రీకరణ చేయాలంటున్నాడు.

ఆయన యీ వర్గాలు తీసుకువచ్చేనేగాని, ప్రజాబాహుళ్యంయొక్క ఆర్థిక సమస్యలు పరిష్కారం కావు. అని ఆయన అభిప్రాయం.

ఎన్నికలు స్వేచ్ఛగా విస్పష్టీకరంగా జరగాల్సిన అవసరం ఉందనీ అలా అయితే అవాంఛనీయులైన రాజకీయ నాయకులు దాదాపు 35 శాతంవరకూ తుడిచిపెట్టుకుపోతారని ముర్షెద్ ఉద్ఘాటించాడు.

అస్ఘర్ ఖాన్

మాజీ విమాన సైన్యాధిపతి ఎయిర్ మార్షల్ అస్ఘర్‌ఖాన్, నున్నితమైన సమస్యలమీద రెఫరెండం తీసుకోవాలంటాడు. ఈయన కొత్తగా యేర్పడ్డ పాకిస్తాన్ జస్టిస్‌పార్టీ అధ్యక్షుడుకూడా. ఆయన రాజకీయ పార్టీలమీదా, రాజకీయ కార్యకలాపాల మీద, రాజకీయ సభలమీదా విధించబడ్డ నిషేధాలను వెంటనే తొలగించాలని కోరాడు. ప్రస్తుతం దేశంలో వాతావరణం "రాజకీయపార్టీలు సాధారణ కార్యకలాపాలను తిరిగి సాగించడానికి" అనుకూలంగా ఉందని భావిస్తున్నాడు.

శ్రీకృష్ణాజూట్ మిల్లు అక్రమ లాకౌట్

ఉగ్రవాద కమ్యూనిస్టుల సహాయ నిరాకరణతో సంప్రతింపులు భగ్నం

(విశాలాంధ్ర విలేకరి)

ఏలూరు, జూలై 4.

జూన్ 26 వ తేదీ నుండి ఏలూరులోని శ్రీకృష్ణాజూట్ మిల్సు మేనేజిమెంటు లే ఆఫ్ పేరుతో అక్రమ లాకౌట్ ప్రకటించింది.

ఈ అక్రమ లాకౌట్‌ను నిరసించుతూ కార్మికులు ఇటీవల ప్రదర్శించిన పదర్శన జరిపారు.

మేనేజిమెంటు ప్రకటించిన ఈ అక్రమ లాకౌట్: కార్మికుల సమస్యలను పరిష్కరించుటలో నక్సలైట్ గ్రూపులు చెందిన శ్రీ గారపాటిసత్యనారాయణప్రభృతుల దిక్కుమాల్యా తరణను కలిసివచ్చుండా ఒంటెత్తు పోకడ చేసి ప్రదర్శించడం కార్మికుల్లో ఏవగింపును గురికావచుతున్నాడు.

లేబర్ ఆఫీసర్ సమక్షంలో జరిగిన సమిష్టి సంప్రతింపుల్లోనూ అన్ని రాజకీయ పక్షాలు చెందిన ఐక్య కార్యాచరణ కమిటీలోనూ నక్సలైట్ గ్రూపు వాళ్లొనక పోవడమే ఇందుకు కారణం.

అంతకిందట జరిగిన కార్మికుల సమావేశంలో ఎర్రజెండా మార్క్సిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ అమరం సుబ్బారావు లాకౌట్ మేనేజిమెంటుతో చేసుకున్న ఒప్పందంలో అయిదు హామీలు కార్మికులకు వ్యతిరేకంగా వున్నందున విచారాన్ని వ్యక్తపరచేస్తూ, ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యపై అందరూ ఐక్యంగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు.

కార్మికులకు చెందిన ఐ.ఎన్.టి.యు.సి. మార్క్సిస్టువార్తో, కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలతో ఐక్యకార్యాచరణ కమిటీ ఏర్పడి ఇప్పటికప్పుడే పని జేస్తున్నది. నక్సలైట్సుకు చెందిన శ్రీ గారపాటి బృందం కూడా తమ వైఖరిని మార్చుకొని ఐక్య కార్యాచరణకు వచ్చేపక్షం వారికికూడా ఈ కమిటీలోకి కో-ఆప్టు చేసుకొనాలని నిర్ణయం జరిగింది.

పూరీ ఉత్సవాలకు ప్రత్యేక రైళ్ళు

ఆగ్నేయ రైల్వే ప్రకటన

కలకత్తా, జూలై 3

పూరీలో జూలై 16, 24 తేదీల్లో జరుగనున్న 'నవకళేవర్': రథయాత్ర; రథయాత్రపుర రాజమన ఉత్సవాల్లో పాల్గొనే యాత్రికుల సౌకర్యార్థం హౌరానుండి పూరీవరకు తిరిగి హౌరాకు రెండుజతల ప్రత్యేక రైళ్ళు నడపాలని ఆగ్నేయ రైల్వే నిర్ణయించింది. యీ మార్గంలో ప్రస్తుతం నడుస్తోన్నబండ్లకు అదనపు బోగీలు తగిలించి పూరీ వరకు నడుపుతారు.

ఈ ప్రత్యేకరైళ్ళు జూలై 14, 15 తేదీల్లో సాయంత్రం గం. 6.20 వి. లకు హౌరాలో బయలుదేరి మరునటిరోజు ఉదయం గం. 7.30 వి. లకు పూరీ చేరతాయి. తిరిగి పూరీనుండి ఈ రైళ్ళు 17, 18 తేదీల్లో రాత్రి ఒంటిగంటకు బయలుదేరి మరునాడు మధ్యాహ్నం గం. 2.20 వి. లకు హౌరా చేరుకుంటాయి. ఈ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్ళల్లో మొదటి, మూడవ తరగతులుమాత్రమే వుంటాయి. రెండింటిలోనూ రిజర్వేషన్ సదుపాయం వుంటాయి.

యాత్రీకుల రద్దీనిబట్టి అవసరమైతే వాల్తేరు, రాయ్‌పూర్, వలసా, భద్రక్ కటక్ స్టేషన్లను దీనిపై పూరీకి ప్రత్యేకరైళ్లు నడపబడతాయి. ఈ ఉత్సవాల సందర్భంలో యాత్రుతీర మార్గంలోని అన్ని రైళ్ళకు అదనపు బోగీలు తగిలిస్తారు.

జైపూర్, మధురైలకు సంచార పోస్టాఫీసులు

న్యూఢిల్లీ, జూలై 3

జైపూర్, మధురై పట్టణాల్లో సంచార పోస్టాఫీసులు రెండాలని తంతి తపాలాశాఖ నిర్ణయించింది

రెండు పట్టణాల్లోని వివిధ ప్రాంతాలకు తపాలా సౌకర్యాలు కల్పించడమేగాక రాత్రి ఎయిర్ మెయిల్ సర్వీసులకు, రైల్వేమెయిల్ సర్వీసులకు అలస్యంగాబోస్టు చేసిన ఉత్తరాలను ఈ సంచార తపాలాశాఖ అందజేస్తుంది.

ఇందుకు కావలసిన వాహనాలు సిద్ధంకాగానే సంచార పోస్టాఫీసులు ప్రారంభమౌతాయి.

దీనితో దేశంలో సంచార తపాలాశాఖల సంఖ్య 18 కి పెరుగుతుంది.

అచ్చంపేటలో తుఫానుకు బాధితులకు సహాయం శూన్యం

అచ్చంపేట, జూలై 2

గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా అచ్చంపేట గ్రామంలో తుఫాను సంభవించి నెల రోజులు పైగా గడచినా ఇంతవరకు ఎలాంటి సాయం అందలేదు.

అనేక విధాలుగా నష్టపడిన పేదలు ప్రభుత్వ సాయం కొరకు ఎదురు తెన్నులు చూస్తూ, సాయం వస్తుందోలేదో అని నిరాశ నిస్పృహ చెందుతున్నారు. నామ మాత్రంగా బియ్యం, బట్టలువంటిపెట్టి సాయం పూర్తిగా చేసినట్లు అధికారులు వూరుకున్నారు.

గ్రామాధికారులు పడిపోయిన ఇండ్ల లెక్కలు తేల్చడంలో చాలా శ్రద్ధ చేశారు. పడిపోయిన ఇండ్ల జాబితాలో చేర్చని పేదకుటుంబాలవారు ఆర్థిక సాయానికై తహశీల్దారుకు అర్జీలు పెట్టుకున్నారు. (పి.పి.)

ఆల్యామినియం పరిశోధనాసంస్థ ఏర్పాటు పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 3

అల్యామినియం పరిశోధనా సంస్థ ఏర్పాటు విషయం పెట్రో రసాయనాల మంత్రిత్వ శాఖ పరిశీలనలో వుంది.

సాంకేతిక సహాయం విషయం విదేశాలపై ఆధార పడకుండా మనకున్న లోటును ఈ సంస్థ తొలగిస్తుందనే ఉద్దేశంతో ఏర్పాటుచేస్తున్నారు.

ఈ సంస్థ బాక్సైటు ఖనికాల పరిశీలన మిశ్రమలోహాల రూపకల్పన, అల్యామినియం ఉత్పత్తిదారుల సమస్యలను పరిష్కరిస్తుంది.

సాంకేతిక విజ్ఞానానికి యిది సమాచార కేంద్రంగా పనిచేస్తుంది.

పీఠాపురం జిల్లా కార్మికసంఘం సమావేశం

పిఠాపురం జూలై

తూర్పుగోదావరిజిల్లా పిఠాపురం పట్టణ జిల్లాకార్మికసంఘ సమావేశం జూన్ 29 వ తేదీ పైండాలవారి సత్రంలో శ్రీరావు వెంకట జగ్గారావు అధ్యక్షతను జరిగింది.

ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘ ఉపాధ్యక్షులు శ్రీ పిల్లలమర్రి వేంకటేశ్వర్లు, తూర్పుగోదావరిజిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ అల్లూరి వెంకటరామరాజు ఫెడరేయానియన్ నాయకులు శ్రీ పి. యస్. శర్మ డాక్టరు యమ్ విశ్వనాథంగార్లుహాజరు అయ్యారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుమాట్లాడుతూ సంఘయొక్క ప్రాముఖ్యతను గురించిన్నీ, సంఘమును బలిష్టము చేయించుకొని ఒక బలీయమైన కార్యకర్తశక్తిగా యీ పట్టణంలో కార్మికులయొక్క న్యాయమైన కోర్కెలను సాధించుకోవలసిందిగా ఉద్బోధించారు.

తరువాత శ్రీ అల్లూరి వెంకట్రామరాజు పి యస్. శర్మ డాక్టరు విశ్వనాథం, రావు వెంకటజగ్గారావు, చిట్టాడ చిన్న, పట్టణ కమ్యూనిస్టుసమితి సెక్రటరీ శ్రీ కోనేటి వీరాస్వామి, సంఘాన్ని బలిష్టంచేసి ఐక్యమత్యంతోవుండాలన్నారు.

తెనాలిలో నాటక, నాటిక ఏకపాత్రాభినయ పోటీలు

తెనాలి, జూలై 3

తెనాలిలో శ్రీ ఆలంపాటి వెంకట్రామయ్య మెమోరియల్ లైబ్రరీ ఆధ్వర్యాన ఆగస్టు 10 నుండి 15 వరకు నాటక, నాటిక, ఏకపాత్రాభినయ పోటీలు జరుగుతాయి. ఈ పోటీలలో పాల్గొనదలచినవారు జూలై 10 వ తేదీ లోపు వివరాలతో క్రింది అడ్రసుకు పంపాల్సివుంది.

కార్యదర్శి: శ్రీ ఆలంపాటి వెంకట్రామయ్య మెమోరియల్ లైబ్రరీ కొత్తపేట తెనాలి వ్రాయవలెను.

తుఫానుకు దెబ్బతిన్న భూములు రిపేరికి అప్పులు

మంజూరులో జరుగుతున్న జాప్యంపై ఖమ్మంజిల్లా రైతాంగం ఆందోళన

ఖమ్మం, జూలై 3

ఇటీవల సంభవించిన పెనుతుఫాన్‌వల్ల పంట కోల్పోయిన ప్రతిరైతుకు రు. 500 ల అప్పుగా ఇస్తానన్న ప్రభుత్వం సకాలంలో అందేటట్లుచేయాలని ఖమ్మంజిల్లా రైతులు భావిస్తున్నారు.

మే నెలలో సంభవించిన పెనుతుఫాన్‌వల్ల అనేక చెరువులు తెగిపోయిన పరిణామగా పండలాది ఎకరాల పొలాలు మేటలు పెట్టడం, నెలెలుపడి నీళ్ళు నిలకడ లేకుండా పోయాయి. ఈ అప్పు సహాయానికి రైతుకు దొరకకుండానే ఆశ లేకుండా పోతున్నది. ఇలాంటి దుస్థితివల్ల ప్రభుత్వంవారు దాని కోసం కేటాయించిన డబ్బు సద్వినియోగపడకుండా మురిగిపోయే ప్రమాదంకూడా లేకపోలేదని రైతులు అనుకుంటున్నారు.

ఖమ్మంపట్టణానికి నూతనంగానాయినెలఒకటో తేదీనుంచి బదిలీఅయి రాబడిన తహసీల్దారైనా యీవని చురుకుగా సాగించి రైతులకు సకాలంలో అప్పు యిస్తారనే ఆశతో రైతులు ఎదురుచూస్తున్నారు.

చెరువుల మరమ్మతులో దగా

మే నెలలో సంభవించిన తుఫానువల్ల ఖమ్మం తాలూకా మల్లెపల్లి, చింతగుర్తి గ్రామంలోవున్న నాలుగు చెరువులూ తెగిపోయాయి. వాటిని తిరిగి పోయిందదానికి కొంతమంది గ్రామ పెత్తందార్లకు కంట్రాక్టు యిస్తారు, వారు డబ్బును తక్కువ స్థాయిలో తెగిపోయిన చెరువులకు సరైన మరమ్మతులు చేయకుండానే పై పెచ్చు గులాబీ చేసి అధికారుల వలలో పడేసుకొని తక్కువ పనికి ఎక్కువగా బిల్లులు చేయించుకొని ప్రభుత్వ డబ్బు విచ్చలవిడిగా కాజేస్తున్నారని. వారు పోయించిన చెరువులు తిరిగి యీ సంవత్సరం వరకు అయినా నిలుస్తాయనే నమ్మకం లేదని. అధికార్లు పరిశీలించి తగిన చర్య తీసుకోవలసిందిగా ఆ గ్రామ ప్రజలు పి. డబ్ల్యు. డి. ఇంజనీరుకు మహజర్లు పెట్టుకున్నారు. దానిపైన విచారణ జరుపుతామని అధికార్లు చెప్పారు.

అత్యవసరంగా జరిగే కార్యక్రమంలో ఇలాంటి దగాలు అనేకం జరుగుతున్నట్లుగా అనేక గ్రామాల ప్రజలు చెప్పుకుంటున్నారు. అధికార్ల పరిధిలో ఆజమాయిషీలేనిదే తుఫాను దాడికి ప్రాంతాలలో ఖమ్మపెట్టే లక్షలాది డబ్బు గాలిలో ఎగిరే పేలపిండి లాగానే అవుతుందనే అనుమానం ప్రజల్లో కలిగింది.

ఖమ్మం తహస్సీల్‌దారు బదిలీ

ప్రస్తుతం ఖమ్మం తహస్సీలుదారుగా వుండి పరిపాలన సక్రమంగా సాగించలేక ప్రజల అవిశ్వాసానికి గురైన శ్రీ దుర్గారెడ్డి ఇప్పటినుండి బదిలీఅయి వారి స్థానంలో శ్రీ లంకా విశ్వనాథం వచ్చి గత నెల 30 తేదీనాడు చార్జి తీసుకున్నారు. లోగా వారు ఇప్పట కొంతకాలం తహస్సీలుదారుగా పని చేశారు.

తూర్పు ఆఫ్రికాలో భారత్ పట్ల సద్భావం

పూనా, జూలై 3

తూర్పు ఆఫ్రికా దేశాలు భారత దేశంపట్ల వ్యతిరేక వైఖరి కలిగివున్నవని వస్తున్న వార్తలు నిరాధారమైనవని ఇటీవల ఆయా దేశాలలో పర్యటించి వచ్చిన లోక్ సభ డిప్యూటీ స్పీకర్ శ్రీ భాదిక్‌కర్ అన్నారు.

పత్రికా విలేకరుల సమావేశంలో తన పర్యటన అనుభవాలను గురించి తెలియజేస్తూ అనేక కష్టాలకోర్చి సంపాదించిన తమ స్వాతంత్ర్యాన్ని నిలిపేందుకు గానించిన కమిత్తం భారతదేశం సహాయం చేస్తుందని నాకు నమ్మకం వస్తున్నది.

స్వాతంత్ర్య పోరాటాలను గురించి భారత ప్రజలకు తెలియజేసే నిమిత్తం, భారతదేశంలో ఒక స్వతంత్ర కేంద్రాన్ని ఏర్పాటు చేయటం అవసరమని తనతో పర్యటించిన వివిధ ఆఫ్రికాదేశాల నాయక

తెలంగాణా ప్రజలకు ముఖం చూపకనే ప్రకటన లిచ్చే మార్క్సిస్టు నాయకులు

రాజమండ్రిసభలో శ్రీ రాజేశ్వరరావు ఖండన

రాజమండ్రి, జూలై 4

"సుందరయ్య, బసవపున్నయ్యలాంటి మార్క్సిస్టు నాయకులు ఇంతవరకు తెలంగాణా ముఖం చూడలేదు. చెన్నారెడ్డి రక్తపాతం జరుగుతుందని అంటే మేము కమ్యూనిస్టులం అడ్డుగా నిలచి ప్రజలకు అండగా వున్నాము" అని ఇచ్చట జరిగిన బహిరంగ సభలో కమ్యూనిస్టులపై మార్క్సిస్టులు వేస్తున్న నిందలను నిరాకరిస్తూ - మార్క్సిస్టుల అపసవ్య ధోరణులను శ్రీ చండ్ర రాజేశ్వరరావు నిశితంగా విమర్శించారు.

పట్టణ కమ్యూనిస్టు సమితి అధ్వర్యాన జూలై 1వ తేదీన సుబ్రహ్మణ్య మైదానంలో జరిగిన సభకు శ్రీ చిట్టూరి ప్రభాకరబాబుది అధ్యక్షతను తెలంగాణా సమస్యపై బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది.

సభను సమీపు ఆదుపేలమంది ప్రజలు హాజరైనారు.

అధ్యక్షులు శ్రీ ప్రభాకర చౌదరి ప్రసంగిస్తూ "ఆనాడు విశాలాంధ్రలో కలవరాదనే ఉద్యమాన్ని కొందరు స్వార్థ నాయకులు లేకగా, నైజాం నిరంకుశత్వానికి వేలాది మంది ప్రాణాలొడ్డి పోరాడిన ప్రజానీకం ఎదిరించి సాగనీయలేదు. మనతోపాటుగా వారు అభివృద్ధి చెందుతూ మనిషి అశతో. నమ్మకంతో తెలంగాణా ప్రజలు మనతో కలిసి ఉండాలని అంగీకరించారు. కాని పదమూడు సంవత్సరాల కాంగ్రెసు పాలన అనంతరం అక్కడి ప్రజలు యీ నరిపాలన అనుభవంతో ప్రత్యేక తెలంగాణా కోసం పోరాడేస్థితికి వచ్చారు. ప్రజలలో అసంతృప్తి అవిశ్వాసం ఏర్పడింపన్నారు.

అనంతరం శ్రీ చండ్ర రాజేశ్వరరావు తెలంగాణా పరిస్థితుల పూర్వాపరాలను వివరిస్తూ ఇలా అన్నారు.

ఆంధ్ర ప్రాంతంలో కొంత నిగ్రహంగా వున్నారు. కాబట్టే అక్కడ పరిస్థితిలో కొంత సడలుపు ఏర్పడింది. ఆంధ్రవారు వినిపిస్తే వారెందుకలా ఉద్రేకపడుతున్నారు? వారంతా మానవులు కాదు రాక్షసులని ఆలోచించారు. అక్కడ ఆ జనాన్ని తప్పుడు మార్గం పట్టించిన కాంగ్రెసు వారు అక్కడవున్నారు.

వారి ప్రాంతంలో వుద్యోగాలు వారికే వుండాలి అనే సూత్రం అమలు జరపలేదు. బ్రహ్మానందరెడ్డి 15 సంవత్సరాలు నుండి ఆర్థికమంత్రిగా, ముఖ్య మంత్రిగా వున్నారు. వారి సెక్యూరిటీ డబ్బు రిమ్యూ డబ్బును పోడంపాడు ప్రాజెక్టు నిర్మాణం కోసం అడిగితే డబ్బులేదనడం జరిగింది. సెక్యూరిటీ, రిమ్యూ డబ్బు మొత్తం 65 కోట్లు కలిపితే పోడంపాడు ప్రాజెక్టుపూర్తయి వారికి విద్యుచ్ఛక్తి లభించివుండేది. వాగ్దానానికి భిన్నంగా వారిపెట్టుబడులను ప్రాంతంలో అడ్డు పెట్టి దుర్వినియోగం చేస్తే-వారి హృదయాలు ఎలా వుంటాయి?

ఈనాడు అనేకమంది మంత్రులకు త్రాగక పోతే నిద్రపట్టదు. గాంధీగారి ఆత్మశాంతి కోసమైనా అక్కడ మద్యపానాన్ని రద్దు చేయకుండా ఇక్కడ రద్దు చేశారు. గాంధీజీ తెలంగాణాలో ఆత్మశాంతి లేకుండా ఇక్కడ వుంటే చాలా? ఈనాడు బెల్లం పుట్టిస్తే మూడున వంతు సారాకాపుకింద పోతోంది. మైసూరు, మధ్యప్రదేశ్‌లలో మద్యనిషేధాన్ని రద్దుచేశారు.

వీళ్ళమనసులో కలిగిన బాధను ఆ నాడు విశాలాంధ్ర వద్దన్న చెన్నారెడ్డి లాంటివారు. బిర్లాలు ఫైనాన్సుచేయు కుంటున్నారు. మనం నైజాముకి భరణంగా ఇస్తున్న 75 లక్షల రూపాయలలో కొంత మొత్తం మనకి వ్యతిరేకంగా వినియోగింపబడుతోంది. అగ్రిమెంటు వుల్లంఘించింది ఇండియా పోతే వీరంతా మన మీదికి ఈ విధంగా రెచ్చగొట్టగలరా?

వారిహక్కులను సమర్థిస్తున్నాడంటే మన ఆంధ్రప్రాంతాల వారిపై జరిపేదుర్మార్గాలను సమర్థించడంకాదు. 1940లో నేనుఅక్కడ వుండి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రారంభించాను. నాకు తెలంగాణా వారిని గురించి బాగా తెలుసు. ఆంధ్రరాష్ట్రాన్ని సాధించడంలో విశాలాంధ్ర సాధించడంలో మొదటి నుండీ కమ్యూనిస్టుపార్టీదే ప్రధాన భాగం.

ఈ స్థితిలో పరిస్థితి విషమించితే 4 వ తేదీన ఇందిరాగాంధి ఇక్కడికి రాకపోతే శ్మశానం మిగులుతుందని ఇంద్రజిత్ గుప్త ద్వారా నేను కబురుపెట్టాను. మొదట చెన్నారెడ్డి ప్రభృతులు ఢిల్లీ వెళ్ళినపుడు ప్రత్యేక తెలంగాణా కోరలేదని బ్రహ్మానందరెడ్డి చెప్పారు. చెన్నారెడ్డి ప్రభృతులూ తెలంగాణా కావాలన్నారు.

3 4 తేదీలలో పోలీసులు వచ్చి విద్యార్థులపై కాల్పులుజరిపారు. అనేకమంది ప్రత్యేక తెలంగాణా కావాలని వాదంపై మొగ్గారు.

ఈ స్థితిలో విశాలాంధ్ర సమైక్యతకు కాపాడడానికి బ్రహ్మానందరెడ్డి రాజీనామా చేయాలని, వెంటనే రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని, రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టుపార్టీ సలహా ఇచ్చింది. రెడ్డిని దించి, రాష్ట్రపతి పాలన పెడితే పరిస్థితి కొంత చల్లబడి అటు పైన వారికి నచ్చజెప్పవచ్చును. ఈ నాటి పరిస్థితిలో ముందడుగాన్ని నిలబడే ధైర్యం పనిరోలేదు. అదు నెలలు కాంగ్రెసుకింద కూర్చుంటే నష్టమేమిటి? కాంగ్రెసువారు తమ గ్రూపు కక్షలతో స్వార్థంతో ఆంధ్ర దేశాన్ని ముక్కలు చేయాలని చూస్తున్నారు. ఆంధ్ర దేశం ముక్కలు కాకుండా నిలబడాలంటే రాష్ట్రపతి పాలనకి ఒప్పుకోవాలి. లొమ్మినవంటి తెలంగాణా ఎం. సి. ఇ రాయి ఏమిటు సరని కోరుతున్నాను.

తెలంగాణా ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజల మధ్య నిలబడి రక్షణ కల్పించింది. సుందరయ్య, బసవపున్నయ్యలు స్టేటుమెంట్లు యిచ్చి పూరుకున్నారు. దేశం ముక్కలౌతోంటే ఈ పెద్దలు తెలంగాణాలో అడుగుపెట్టలేదు. పైగా తెలంగాణా ప్రజలను రక్షించాలని, వారిని అణచాలని స్టేటుమెంట్లు ఇచ్చారు. అది ఆ ప్రజలను రెచ్చగొట్టడానికి పనికి వస్తుంది. మార్క్సిస్టు పార్టీకి హైదరాబాదులో పైసలోడ్డు లేదు. మార్క్సిస్టు పోలులు ఎక్కడా ఒక్క మీటింగైనా పెట్టలేదు. కమ్యూనిస్టు పార్టీ అక్కడి ప్రజలమధ్య నిలబడి ఆంధ్రులు నివసించే ప్రాంతాలపై దౌర్జన్యం జరిపితే ఎగసినవిధంగా జనాలు చేపుకోవని దౌర్జన్యవాదులను ఎదుర్కొంది. కాని మోటూరి హనుమంతరావు రాజమండ్రివచ్చి కమ్యూనిస్టులను తిడుతూ ఉపన్యాసాలిస్తే అక్కడ ఆంధ్రులకు రక్షణ ఎలా కలుగుతుంది?

ఇలాంటిస్థితిలో అక్కడి కమ్యూనిస్టుపార్టీ తెలంగాణావాదులతో చేతులు కలుపుకుంటిని. కమ్యూనిస్టుపార్టీ ఏమి చేస్తోందని, ఒడ్డుమీద వుండి గొడ్డలుపనేశారు అనుగుతున్నారు. అక్కడి కార్మికవర్గం కమ్యూనిస్టుపార్టీకి అనుకూలంగా నిలబడింది. కమ్యూనిస్టుపార్టీ విత్యం జీవన్మరణసమస్యలలోవుంది కమ్యూనిస్టుపార్టీ ప్రజలమధ్యనిలబడింది. మార్క్సిస్టులకి రెండు జిల్లాలు మినహా అక్కడ బలం లేదు. కమ్యూనిస్టుపార్టీ అన్ని జిల్లాలలోను వుంది. ప్రతిచోటా శక్తివంతం లేకుండా ఆంధ్రులు సేవ చేసింది. సమైక్యతకు కృషి చేస్తోంది. మార్క్సిస్టులు కలకత్తాలో కూర్చున్నారు. రామానందతీర్థలాంటి మంచి నాయకులను ఉద్యమంలోకి తెస్తే ఆంధ్రులు మంచి జరుగుతుంది. కాని కలకత్తాలోనో, బెజవాడలోను మార్క్సిస్టులు స్టేటుమెంట్లు ఇస్తే రక్షణ కలుగుతుందా? కమ్యూనిస్టుపార్టీ ఏమిచేసింది. హైదరాబాదు ప్రజలకి తెలుసును. ఆఖరిక్షణం వరకూ విశాలాంధ్ర సమైక్యతకు కృషి చేస్తున్నాం.

తెలంగాణా నాయకులను అరెస్టు చేయడంవల్ల మరింత ఆగ్రహి పెరిగింది' కాని ఆంధ్రులకు రక్షణ కలగలేదు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలి. వెంటనే రాష్ట్రపతిపాలన పెట్టడం వల్ల కొంత శాంతత నెర్పడుతుంది. అక్కడివారు ప్రశాంతతతో ఆలోచించడానికి ఆంధ్ర ప్రాంతంవారు సహకరించాలి. ఈ విజ్ఞప్తి చేయడానికి ఇక్కడికి వచ్చాను. ఈ విశాలాంధ్ర సమైక్యత కాపాడడంలో కమ్యూనిస్టుపార్టీకి ప్రజలు అండదండలుగా నిలవాలని కోరుతున్నాను" అన్నారు.

హరిజనుల ప్రవేశం నిరాకరించిన హోటల్ యజమాని

కోర్టులో జుల్మానా

(విశాలాంధ్ర విలేకరి)

అంబాజీపేట, జూలై 4

తూర్పు గోదావరిజిల్లా కొత్తపేటతాలూకా జి. పెదపూడి గ్రామానికి చెందిన శ్రీమతి బండారు రామమ్మ అను కాఫీహోటల్ యజమానురాలు హరిజనులను తన కాఫీహోటల్ లోనికి రానీయ లేదనే కారణాన డు. 100లు జరిమాన. అది చెల్లిందని పక్షంలో 3మాసాల పైదు విధిస్తూ కొత్తపేట జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ గతనెల 28నతీర్పుచెప్పారు. ఈ సంఘటన సుమారు సంవత్సరం క్రితం జరిగింది.

శ్రీ ఎస్. సి. శుక్లాపై చార్జిషీటు

కాంగ్రెస్ సభ్యులచే నిజలింగప్పకు సమర్పణ

భోపాల్, జూలై 2

నాయకత్వంలో మార్పు చేయాలని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎస్.సి. శుక్లాపై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక ముఖ్య చార్జిషీటును రూపొందించారని తెలియ వచ్చింది.

"పరిపాలనలో పెత్తనదనం. ఆశ్రితపక్షపాతం" అనేఆరోపణలు శ్రీ శుక్లాపై గావిస్తూ మెమోరాండంలో పేర్కొన్న అంశాలపై విచారణ జరపాలని ఆరోపణల ఖర్తంలో శ్రీ నిజలింగప్ప నుద్దేశిస్తూ రాశారు.

చార్జిషీటును శ్రీ నిజలింగప్పకు సమర్పించేందుకు యిద్దరు నాయకులు నేటి ఉదయం ఢిల్లీ బయలుదేరారు.

త్వరలో సరిహద్దు గాంధీ భారత్ సందర్శన

న్యూఢిల్లీ, జూలై 3

నెహ్రూ అవార్డు స్వీకరించడానికి, గాంధీ శత జయంత్యుత్సవాలలో పాల్గొనే నిమిత్తం సరిహద్దు గాంధీ శ్రీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ కు. 80లక్షం సర్వ బహూకరించబడుతుంది.

శ్రీ జయప్రకాష్ నారాయణ అధ్యక్షతన గఫార్ ఖాన్, పరిషద్ గాంధీ సరిగిరి సమితి సమావేశం జరిగింది. నిధి సేకరణ జరపాలని నిర్ణయించడం జరిగింది. కలకత్తాకు చెందిన శ్రీ మోహన్ లాల్ దుగ్గడ్ ను ఎంచుకు. 25 వేలు ప్రదమంగా ఇచ్చారు. భారత్ ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ రు. 1000 లు విరాళమిచ్చారు.

ఢిల్లీ హౌదాల నుంచి కనీసం రు. 10 లక్షలు సేకరించాలని ఢిల్లీ సరిగిరి సమితి నిర్ణయించింది.

హరిజనులపై భూస్వాముల దాడి

భీమవరం, అక్కుర్తి గ్రామాల ఘటనలపై ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్ష, కార్యదర్శుల ఖండన

విజయవాడ, జూలై 3

గుంటూరు జిల్లా బంగోలు తాలూకా భీమవరం హరిజన సర్పంచ్ మృతికి కారణభూతులైన గ్రామభూస్వాముల దౌర్జన్యాలను ఖండిస్తూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీయుతులు స్వర్ణ వేమయ్య, గుజ్జుల ఎల్లమంధా రెడ్డిలు నేడొక ప్రకటన చేశారు.

గుంటూరుజిల్లా బంగోలు తాలూకా. భీమవరం హరిజన సర్పంచ్ ఇంకా అనేక మంది హరిజనులను పెండ్లి సందర్భంలో భూస్వాములు కిరాతకంగా కొట్టి, హింసించారు. సర్పంచ్ మరణించారు.

అదేవిధంగా చిత్తూరు జిల్లా అక్కుర్తి గ్రామానికి చెందిన హరిజనుడు గోనె ధర్మయ్య. ఆ గ్రామ భూస్వాములచే దారుణంగా హత్యగావింపబడ్డాడు.

వ్యవసాయ కార్మికులపైన ముఖ్యంగా పేద నిమ్నజాతుల వారిపైన భూస్వాముల దౌర్జన్యాలు రోజురోజుకు పెచ్చరిల్లుతున్నాయి. అనేక గ్రామాలలో యిదే విధంగా సాగుతున్నాయి. ప్రభుత్వం యిలాంటి దుర్మార్గాలను అరికట్టుటలో సంపూర్ణంగా విఫల మవుతున్నది. కేవలం భూస్వాములకు అనుకూల విధానాలనుఅవలంబిస్తున్నది. ఇకనైనా ప్రభుత్వం వెంటనే ఇలాంటి దుర్మార్గాలకు తలపడిన నేరస్తులందరిని గట్టిగా శిక్షించాలి.

గ్రామాలలో వ్యవసాయ కార్మికులు ఐక్యతతో భూస్వాముల దురాగతాలను అరికట్టుటకు పూనుకోవాలి. వారి దౌర్జన్యాలను ప్రతిఘటించాలి.

రాష్ట్రంలో ప్రదాంత్ర వాదులంతా నిమ్నజాతి ప్రజలపై భూస్వాములు సాగించే దాడులను ఖండించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. సంఘ కార్యకర్తలంతా భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా, వ్యవసాయ కార్మికులను సమీకరించవలసినదిగానూ, వ్యవసాయ కార్మికులకు అండగా నిలబడవలసినదిగాను కోరుతున్నాము.

త్వరలోనే నాల్గవ కమ్యూనిస్టు పార్టీ?

శ్రీ వానిరెడ్డి నాయకత్వాన

కలకత్తా, జూలై 2

ఆంధ్ర ఉద్యమాన నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి నాయకత్వాన త్వరలోనే నాల్గవ కమ్యూనిస్టు పార్టీ ఏర్పడే సూచనలున్నాయని యిక్కడి కమ్యూనిస్టు వర్గాల ద్వారా తెలియవచ్చింది.

శ్రీ నాగిరెడ్డి యిటీవల కలకత్తా నందర్శించినప్పుడు ప్రముఖ నక్సల్‌బరీవాదులను కలుసుకొని చర్చించారు. వీరు కొత్తగా ఏర్పడ్డ భారత మార్క్సిస్టు లెనినిస్టు పార్టీతో సంబంధాలు లేకుండా వున్నారు.

భారత మార్క్సిస్టు - లెనినిస్టుపార్టీ ఆవిర్భావంలో మావోయిజంగా అనుగుణాలల్లో నడవటంలేదని వీరు అభిప్రాయపడ్డారు.

క్రీ. శ. 2000 నాటి కార్యాలయస్వరూపం

మ్యూనిక్ సంస్థ నమూనా

న్యూఢిల్లీ, జూలై 3

భవిష్యత్తులో ఏ కార్యాలయమైనా ఎలా ఉంటుంది? ఇప్పటిలాగే ఇత్తర ప్రత్యుత్తరాల ఫైళ్ళన్నీ గుట్టలుగా పడి వుంటాయా? కెరిపోను గంటలు గణ గణ మోగుతూనే వుంటాయా? ఫైళ్ళు పెట్టుటనే తీరువాలు వరుసగా దాదులు తీరి వుంటాయా?

క్రీశః 2000 సంవత్సరం నాటి అదర్శ కార్యాలయంలో యివేవీ వుండవనీ. నాటి స్థానాన్ని కెరిపిఐన్ కెరలూ, కంప్యూటర్లూ, మైక్రో ఫిల్ములూ ఆక్రమిస్తాయనీ మ్యూనిక్ నగరానికి చెందిన జీవితబీమా సంస్థ తయారు చేసిన నమూనా కార్యాలయాన్ని చూస్తే మనకు తెలియవస్తుంది.

కంప్యూటర్లు, మైక్రో ఫిల్ములద్వారా నేకరించబడిన సమాచారాన్ని కెరిపిఐన్ తెరపై ఫిలిమ్స్‌లో కార్యాలయ కార్యదర్శులు పరిశీలించి తక్షణ నిర్ణయాలు తీసుకొంటారు. కెరిపిఐన్ తెరపై ప్రదర్శింపబడిన లెక్కల సమాచారం పెన్ పెండర్లచే ఎప్పటికప్పుడు సమోదు చెయ్యబడతాయి.

ఎలక్ట్రానిక్ కెరిలోనుకు మైక్రోఫిల్ము, లాడ్స్‌కీకు అమర్చబడి వుంటాయి. కెరి పోస్ట్ నంబర్లను కూడా అదే సమోదు చేసుకుంటుంది. దూరంగావున్న క్లిష్టమైన ఒక పరికరానికి యివన్నీ కలపబడి వుంటాయి.

వట్లూరు పాఠశాల మేనేజర్ దుశ్చర్యలు

టీచర్లపై పగసాధింపు చర్యలు: రిపోర్టు చేసినా అధికారుల మౌనం

ఏలూరు, జూలై 4

ఏలూరుపట్టణానికిసమీపగ్రామమైన వట్లూరులోగల చేగొంట సత్యన్నారాయణ అప్పర్ ప్రయివేటు పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయుల ఎడ అ పాఠశాల కరస్పాండెంట్ శ్రీ యం. వెంకటేశ్వరరావు జరుపుతున్న అక్రమచర్యలు మితిమీరిపోతున్నాయి.

ఈ కరస్పాండెంట్ జరిపే అక్రమాలను గురించి విశాలాంధ్రలో ప్రచురణ జరిగిన విషయం పాఠకులకు విదితమే.

పత్రికలో పడిన వార్తను చూచి రెచ్చిపోయిన శ్రీ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులను నిర్బంధించి వారు సక్రమంగా జీతాలు చెల్లించుతున్నట్లుగా స్టేట్‌మెంట్లు వ్రాసి ఇవ్వవలసినదిగా, లేదంటే ఉపాధ్యాయులను పనినుండి తొలగించుతామని అట్లా వ్రాసి ఇవ్వనందుకు అంగీకరించని ఉపాధ్యాయుల సర్వీస్ విషయాన్ని, సర్టిఫికెట్లు వారికి జేస్తామని బెదిరించడం జరుగుతున్నది.

ఈ విషయమై పాఠశాల కమిటీ అధ్యక్షులకు తెలిసినా, స్కూలు ఇన్‌స్పెక్టర్‌కు తెలిసినా ప్రయోజనంలేదంటా పోయిందని తెలుస్తున్నది.

ఈ మధ్య తన అక్రమచర్యలను బయటపెట్టిన శ్రీ చదం. గోపాలకృష్ణులనే ఒక ఉపాధ్యాయుని కరస్పాండెంట్ చొక్కా పట్టుకొని పాఠశాలనుండి బయటకు లాగి దుర్భాషలాడి అవమానపరిచినట్లుగా ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.

ప్రధానోపాధ్యాయుడు గారూ, పాఠశాల కరస్పాండెంట్‌గారూ సన్నిహితులు. వెలయించుచున్న శ్రీ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయుల అక్రమాలను పాఠశాల కమిటీ వారు ప్రోత్సహించు పూనికను మొదలే మనేసి దార్యత వహించడం లేదు.

ఈ పెద్ద మనిషి ప్రతిసారా ఉపాధ్యాయుల వద్దనుండి బ్యాంకుకు జీతంలో రు. 46 నుండి 50 వరకు రోజు పెట్టి మీ తప్పు స్థానం ఉపాధ్యాయులకు విశాలాంధ్ర పత్రికలో తెలియజేశారు.

సస్పెండు పొందిన ఉపాధ్యాయులను ఎలా మనముందు దొంగిలించబడినా కొత్తవారిని నియమించడమే జరుగుతూ వారి నుండి రు. 500 నుండి 1000 వరకు పుచ్చుకొనే దాదాపాటి వ్యవహారం చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతుంటారు.

ఈ సమస్యపై ఉపాధ్యాయులు అందరూ సమస్త పక్షపాతమవుతున్నారు. (సం వి)

జాతి వివక్షవల్ల నైపుణ్యం నాశనం

లండన్, జూలై 3

బ్రిటన్‌లోగల జాతివివక్షతవల్ల పాలనైపుణ్యత వృథా అవుతుందని, దాన్ని ఎదుర్కొనే నిమిత్తం ఇంపైన సభ్యత్వం అవసరమని, పార్లమెంటులో అందజేసిన నివేదికలో దాని సంబంధాలు బోధ్యత తెలియజేసింది.

భారత, పాకిస్తాన్, వెస్టు ఇండీస్ మొదలగు ముఖ్యమైన వలస దేశాలను గురించి ఉన్నంగా తెలిసిన గొప్పలు బోధుకు అవసరమని తెలియజేసింది.

ఉద్యోగాలలోను, గృహ సౌకర్యాలను కల్పించటంలోను వర్ణ, వర్ణ వివక్షతను నాటేంచటం చట్ట విరుద్ధమని గతసంవత్సరం ఒక శాసనాన్ని ఆమోదించారు. ఈశాసనం ప్రకారం ఏర్పాటుచేసిన 12 మంది సభ్యులు గల బోర్డు అందజేసిన మొదటి నివేదిక యిదే.

పైకి ఉమలుగా విద్యనభవిస్తే మొదటి నాలుగు నెలలో దోర్తుకు 507 పిరియాదులు అందాయి. పిరియాదులు చేసినవారిలో వలస వచ్చినవారు చాలామంది వున్నారు. తమదృష్టాన్ని కట్టిపెట్టిగా అమలుపరచాలని బోర్డు తెలియ చేసింది.

ప్రభుత్వ రంగ పరిశ్రమలపై వివరణ

ప్రజాసోషా సంఘ సభ్యులిచే

గుంటూరు, జూలై 3

ప్రభుత్వ రంగంలో వున్న పరిశ్రమలన్నీ పైవ్యక్తుల చేతులకు అప్పగించడం, ఒక్క హిందూస్థాన్ యాంటిబయాటిక్స్ మినహా ఉత్పత్తి పరిశ్రమలన్నీ లాభాలార్జించాయని ప్రజాసోషా సంఘం గుంటూరు శ్రీ ఆర్. పిశరయ్యగారు నిన్న ఇక్కడి పత్రికా విలేకర్లకు తెలియజేశారు.

ఇటీవల ప్రభుత్వం ఇచ్చిన అక్రమాలను గురించి విశాలాంధ్రలో ప్రచురణ జరిగిన విషయం పాఠకులకు విదితమే.

పత్రికలో పడిన వార్తను చూచి రెచ్చిపోయిన శ్రీ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులను నిర్బంధించి వారు సక్రమంగా జీతాలు చెల్లించుతున్నట్లుగా స్టేట్‌మెంట్లు వ్రాసి ఇవ్వవలసినదిగా, లేదంటే ఉపాధ్యాయులను పనినుండి తొలగించుతామని అట్లా వ్రాసి ఇవ్వనందుకు అంగీకరించని ఉపాధ్యాయుల సర్వీస్ విషయాన్ని, సర్టిఫికెట్లు వారికి జేస్తామని బెదిరించడం జరుగుతున్నది.

ఈ విషయమై పాఠశాల కమిటీ అధ్యక్షులకు తెలిసినా, స్కూలు ఇన్‌స్పెక్టర్‌కు తెలిసినా ప్రయోజనంలేదంటా పోయిందని తెలుస్తున్నది.

ఈ మధ్య తన అక్రమచర్యలను బయటపెట్టిన శ్రీ చదం. గోపాలకృష్ణులనే ఒక ఉపాధ్యాయుని కరస్పాండెంట్ చొక్కా పట్టుకొని పాఠశాలనుండి బయటకు లాగి దుర్భాషలాడి అవమానపరిచినట్లుగా ఆ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు తెలుపుతున్నారు.

ప్రధానోపాధ్యాయుడు గారూ, పాఠశాల కరస్పాండెంట్‌గారూ సన్నిహితులు. వెలయించుచున్న శ్రీ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయుల అక్రమాలను పాఠశాల కమిటీ వారు ప్రోత్సహించు పూనికను మొదలే మనేసి దార్యత వహించడం లేదు.

ఈ పెద్ద మనిషి ప్రతిసారా ఉపాధ్యాయుల వద్దనుండి బ్యాంకుకు జీతంలో రు. 46 నుండి 50 వరకు రోజు పెట్టి మీ తప్పు స్థానం ఉపాధ్యాయులకు విశాలాంధ్ర పత్రికలో తెలియజేశారు.

సస్పెండు పొందిన ఉపాధ్యాయులను ఎలా మనముందు దొంగిలించబడినా కొత్తవారిని నియమించడమే జరుగుతూ వారి నుండి రు. 500 నుండి 1000 వరకు పుచ్చుకొనే దాదాపాటి వ్యవహారం చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతుంటారు.

ఈ సమస్యపై ఉపాధ్యాయులు అందరూ సమస్త పక్షపాతమవుతున్నారు. (సం వి)

పంజాబ్ ప్రభుత్వానికి కమ్యూనిస్టుపార్టీ తోడ్పాటు

జలంధర్, జూలై 3

పంజాబ్‌లోని అకాలీ-జనసంఘ్ మిశ్రమ ప్రభుత్వానికి భారత కమ్యూనిస్టుపార్టీ తన తోడ్పాటును యికముందు కూడా కొనసాగిస్తూనే వుంటుందని పార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

పంజాబులో శ్రీ గుర్నామ్‌సింగ్ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ తన తోడ్పాటును ఉపసంహరించుకున్నదన్న వార్తపై వ్యాఖ్యానిస్తూ, ప్రజా ప్రయోజనాలకు రాష్ట్రమంత్రివర్గం ప్రతికూలంగా ప్రవర్తిస్తున్నందున తమకు అసంతృప్తిగానున్నా, మంత్రివర్గానికి తమ తోడ్పాటు నిరంతరమూ ఉపసంహరించలేదని ఆయన చెప్పారు.

లోక్‌పాల్ బిల్లు సంయోధ్రిసాద్ వైఖరి

తిరువనంతపురం, జూలై 3

లోక్‌పాల్ బిల్లు పరిధిలోనుండి ప్రధానిని మినహాయించి చేసిన సవరణలు కమ్యూనిస్టు పార్లమెంటుసభ్యులు సూచించగా అంగీకరించలేని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంయోధ్రిసాద్ పత్రికలవారితో అన్నారు.

కేరళ కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. అచ్యుతమేనన్ విద్యుత్ ఆదాన ప్రదానం చెయ్యగా జూలై 21వ లోకపాల్ బిల్లు ప్రధాన వక్తం. ఉన్నతిపాయ (ప్రజలపై మీద సంతకాలు జేసేవిధంగా యిచ్చిన కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యులు దీనికి అత్యంతమైన ప్రాధాన్యతనిచ్చారు.

లోక్‌పాల్‌బిల్లుకు సంబంధించి కమ్యూనిస్టు పార్టీ సంయోధ్రిసాద్ విశాలాంధ్ర పత్రికలకు ఇంటర్వ్యూలు విడుదలలో ఇచ్చిన సమాధానం రేపటికి.

లోక్‌పాల్ బిల్లుకు సంబంధించి కమ్యూనిస్టు పార్టీ సంయోధ్రిసాద్ విశాలాంధ్ర పత్రికలకు ఇంటర్వ్యూలు విడుదలలో ఇచ్చిన సమాధానం రేపటికి.

పత్రికా మీన్స్ ఎలక్ట్రుయల్‌కు సంబంధించి కమ్యూనిస్టుపార్టీ సమర్పించిన సవరణలు ఆమోదించలేదని ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్యుతమేనన్ ప్రకటించారు. కొన్ని సవరణలు ప్రభుత్వ రంగంలోనే నిర్వహించవలసి వుంటుందన్నారు. దీనికి పత్రికా స్వేచ్ఛకు ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు.

విశాలాంధ్ర

రేడియో

ఆదివారం జూలై 6

శక 1891 ★ ఆషాఢ 16

విజయవాడ

357.4 మీ (840 కిలోసై)

ఉదయం: 6.00 వందేమాతరం, ప్రసార విశేషాలు; 6.10 భక్తిరంజని; - అధ్యాత్మ రామాయణ కీర్తనలు - శ్రీ నవ భక్తి గేయాలు; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలం పనులు; 7.00 తె. వా: 7.15 సంగీత శకలం - సీనియర్లకు; 7.30 ఆకాశవాణి - సంస్కృత కార్యక్రమం; 7.45 హిందీ పాఠము; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 వార్తాపరిక్షు; 9.15 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా: 1.40 వనితా పంచులు; 1.50 తె. వా: 2.00 వాతావరణసూచన - ప్రసార సమాప్తి.

3.00 సంక్షిప్త శబ్ద చిత్రం హైదరాబాదు; 4.00 సమాప్తి.

సాయంత్రం: 5.30 ఎస్. రమణి - వీణపై 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 కర్ణ - బుర్రకథ; 6.25 వ్యవసాయదారులకు వార్తావిశేషాలు; 6.30 కర్ణ - బుర్రకథ; 7.00 తె. వా: 7.15 వంట సీమలు; 7.45 మేధావుల సదస్సు; 8.00 గానమధురి; 8.15 చిత్రతరంగిణి; 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 హైదరాబాదు; 10.00 హైదరాబాదు; 10.30 ఆం. వా: 11.05 జన గణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

62.50 మీ (4800 కిలోసై)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.35 భక్తిరంజని; 7.00 తె. వా; 7.15 సంగీత శకలం; 7.30 ఆకాశవాణి; 7.45 స్తుతిమాల; 7.55 సూక్తిముక్తావళి; 8.00 హిం. వా; 8.15 ఆం. వా; 8.30 నోరి నాగభూషణం. నోరి శ్రీనివాసశర్మ - వయోలిన్ యుగళం; 9.30 వాతావరణ సూచన - ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 రంగవల్లి; 1.30 ఆం. వా; 1.40 చిత్రసీమ; 1.50 తె. వా; 2.00 వాతావరణసూచన. చిత్రసీమ; 2.15 బాలకోరం; 3.00 సంక్షిప్త శబ్దచిత్రం 4.00 సమాప్తి.

సాయంత్రం: 5.55 ప్రసార విశేషాలు; 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ వార్తలు; 6.15 ఉర్దూలో కార్యక్రమం (హైదరాబాద్ - కడపటి మ్యాగజీన్); 6.25 వ్యవసాయదారులకు; 6.30 గ్రామసీమలు; 7.00 తె.వా; 7.15 గాంధీజీ రచనలనుండి కొన్నిముక్కలు; 7.30 లలితసంగీతం; 7.45 మేధావులపదస్సు; 8.00 ఈమాసపు పాట; 8.15 దేశసేవకై ప్రాణాలర్పించినవారు - ప్రసంగం; 8.35 విరామ సంగీతం; 8.30 మీకు కోరినపాటలు; 8.45 హిం. వా; (కడప, విశాఖపట్టణాలు మాత్రము); 9.00 ఆం. వా; 9.15 రాగం, తానం, పల్లవి; 10.00 నోరి నాగభూషణం, నోరి శ్రీనివాసశర్మ - వయోలిన్ యుగళం; 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన- జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోసై.)

సా॥ 5.55 నుండి రాత్రి 10.35 వరకు

శనివారములు మాత్రము

సా॥ 5.55 నుండి రాత్రి 11.05 వరకు

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలోసై.)

సా॥5.55 నుండి రాత్రి 10.35 వరకు

హైదరాబాద

రాష్ట్రపతి పదవికి అభ్యర్థి: పాలం విమానాశ్రయంలో ప్రధాని పత్రికాగోష్ఠి

న్యూఢిల్లీ, జూలై 3

రాష్ట్రపతి ఎన్నికసందర్భంగా తాను ఏ అభ్యర్థినీ సూచించలేదని ప్రధాని ఇందిరా గాంధీ నేడిక్కడ అన్నారు.

జపాన్‌నుండి ఇందిరాగాంధీ పాలం విమానాశ్రయానికి రాగానే, తెలంగాణా, బీహార్, రాష్ట్రపతి ఎన్నికవగైరా వివిధసమస్యలపై విలేకరులు అనేక ప్రశ్నలు వేశారు. పై సమస్యలను ప్రభుత్వం, పార్టీలోని తన సహచరులతో చర్చించాల్సివుందని ఆమె సమాధానం చెప్పారు.

రాష్ట్రపతి అభ్యర్థిత్వానికి తా త్కాలిక రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరినిమీరుపట్టుబడుతున్నారా అని ప్రశ్నించగా తనకు తెలియదని చెప్పారు.

బెంగుళూరులో జరిగే ఎ. ఐ. సి. సి. లో ఆ విషయం నిర్ణయిస్తారా అని ప్రశ్నించగా వాస్తవంగా చెప్పలేను." అన్నారు.

విమానాశ్రయంలో ఇందిరా గాంధీకి ఉపప్రధాని మురార్జీ దేశాయి, యితర మంత్రివర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు అత్యధిక సంఖ్యలో స్వాగతం యిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి కూడా హాజరయ్యారు.

జపాన్, ఇండోనీషియా నాయకులతో తాను జరిపినవర్చలపైన, అంతర్గతరాజకీయ పరిస్థితులపైన ప్రధాని పత్రికలవారి ప్రశ్నలకు సమాధానం యిచ్చారు. బ్రహ్మానందరెడ్డి రాజీనామా విషయం తన సహచరులతో సంప్రతించాలని అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టే విషయంకూడా తాను యింకా సంప్రతించాల్సివుందని అన్నారు.

త్వరితగతిని మారిపోతున్న ప్రస్తుత ప్రపంచంలో, వివిధ దేశాల నాయకుల అభిప్రాయాలు, ప్రజల మన స్తత్వం తెలుసుకోవాలంటే వ్యక్తిగతసంప్రదింపులు అవసరమని జపాన్, ఇండోనీషియాల పర్యటనకు తమకు అవకాశం లభించినందుకు సంతోషం వ్యక్తంచేస్తూ చెప్పారు.

భారతదేశంతో సహకారానికి జపాన్ స్వాగతం యిస్తోందనీ, జపాన్ మనకు లోగడ సహాయం చేస్తోందనీ యిప్పుడుకూడా సహాయం చేస్తోందనీ, ఆసియా భద్రతపై జపాన్ ప్రధానితో అభిప్రాయాలు ఇచ్చిపుచ్చుకున్నాననిఆమె అన్నారు.

జపాన్, ఇండోనీషియాలలో తనపర్యటన ఉద్రేకరహితంగా ముగిసిందని అన్నారు.

భారత్‌లో మంచి సంబంధాలు ఏర్పాటు చేసుకోవాలని ఇండోనీషియా అధ్యక్షుడు సుహార్తో తాంచిస్తున్నట్లు తాను విశ్వసిస్తున్నానని ఆమె అన్నారు.

అంతకుముందు దుండం విమానాశ్రయంలో పత్రికలవారికి ప్రధాని హాజరైనారు. బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ, ఉప ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు పశ్చిమబంగాల్‌కు అదనపు ఆర్థిక సహాయంకావాలని అడిగారనీ, అన్ని రాష్ట్రాల సమస్యలను సమానంగాచేయాస్తామని ఆమె అన్నారు.

బ్రిటిష్ కంపెనీ పెస్టింగ్ హౌస్‌లో కేంద్రం భాగస్వామ్యం తీసుకునే విషయంలో ఆమె ఎట్టి హామీ యివ్వలేదు.

రైల్వే సరకులను ఉత్పత్తిచేసే బ్రిటిష్ కంపెనీ విషయం నేను ప్రధానితో చర్చించానని, ఆ తర్వాత తెలియపరుస్తానని ప్రధాని సమాధానం చెప్పినట్లు జ్యోతిబాసు పత్రికలవారికి చెప్పారు.

స్పర్శ నియంత్రణ కొత్త ఆర్డినెన్సు

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా కేంద్ర ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 2

1969 స్పర్శ నియంత్రణ ఆర్డినెన్సు నేడు ప్రకటింపబడింది. ఈ ఆర్డినెన్సు వెంటనే అమలులోకి వస్తుంది.

ఈ ఆర్డినెన్సు ప్రకారం 27(2)(డి), 27 (6), 32, 46, 83, 100 సెక్షన్లు తిరిగివినియోగపరిచినట్లాయి. పై సెక్షన్లు చెల్లవని సుప్రీంకోర్టు లోగడ ప్రకటించిన దృష్ట్యా, తిరిగి యీ ఆర్డినెన్సు జారీ చెయ్యబడింది.

కోర్టు చెల్లదని లోగడి తీర్పు యిచ్చిన 5 (2) (1) సెక్షన్‌ను తొలగించుకుండా తొలగించింది.

ఈ ఆర్డినెన్సువల్ల స్పర్శ నియంత్రణ చట్టంలోని యీ క్రింది సెక్షన్లు వస్తువులు చేరగ. ఇదివరకు సంబంధించిన 8 (2), బంగారం తుద్దిచేసేవారికి సంబంధించిన 17 (2) (డి), 17 (8) నిబంధనలు. పెండి తుద్దిచేయగా లభించిన బంగారం అమ్మకానికి సంబంధించిన 26, లైసెన్సు పొందిన వర్తకుల వద్దనుండి సేకరించిన బంగారానికి సంబంధించిన 30 (2) (సి). సర్టిఫై చేయబడిన స్వర్ణకారులకు సంబంధించిన 30 (4) నిబంధన, లైసెన్సులు, సర్టిఫికెట్లు రద్దుకు సంబంధించిన 50 నిబంధన, నిబంధనలు రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారానికి సంబంధించిన 144 సెక్షనుకూడా యీ ఆర్డినెన్సు ద్వారా సవరించబడ్డాయి.

హిందుస్థాన్ గృహ నిర్మాణ ఫ్యాక్టరీ లాకౌట్

న్యూఢిల్లీ, జూలై 3

ప్రభుత్వ పారిశ్రామిక సంస్థ హిందుస్థాన్ గృహ నిర్మాణ ఫ్యాక్టరీలో కేంద్ర వర్క్స్, గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ నేడు లాకౌట్ ప్రకటించింది.

పనికి హాజరు కావడంలు కార్మికుల వేతనాలో కోత పెట్టడంతో, ఉద్రిక్తతలైన కార్మికులు మేనేజింగ్ డైరెక్టరు, కొందరు పోలీసు అధికారులతో సహా సుమారు 100 మందిని ఒక బిల్డింగ్‌లో పెట్టి తాళం వేసిన తర్వాత, ఫ్యాక్టరీ పాలకవర్గ భవనానికి నిప్పుపెట్టారు.

ఫ్యాక్టరీలో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితుల దృష్ట్యా, పరిష్కరించేందుకు తగిన పరిష్కార మార్గం లభించేవరకు, ఫ్యాక్టరీ లాకౌటు ప్రకటించడం మినహా ప్రత్యామ్నాయం లేదని మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ పి.ఆర్. నాయక్ నేడు పత్రికలవారికి చెప్పారు.

ఈ వివాదంలో తొక్కిసలాటనుకోవలసిందిగా లేబరుకమిషనర్‌ను ఫ్యాక్టరీ మేనేజిమెంటు కలుసుకోవడం జరిగిందని ఆయనఅన్నారు.

నిన్న జరిగిన ఘటనలో బిల్డింగ్ ఆస్తి నష్టం మొత్తం రు. 6 లక్షల వరకు వుంటుందని ఆయన అన్నారు.

ఢిల్లీకి దక్షిణభాగంలో యీ ఫ్యాక్టరీవుంది.

చెన్నారెడ్డి ప్రభృతులచే రిట్ దరఖాస్తు

హైదరాబాద్, జూలై 3

తమపై చెన్నపట్నం సవాలుచేస్తూ తెలంగాణా ప్రజాసమితి నాయకులు డా. ఎం. చెన్నారెడ్డి కొండా లక్ష్మణ్, మరో 15 మంది నాయకులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషనుదాఖలు చేశారు.

పై నాయకులు రాష్ట్రపతి పాలనలో ప్రవేశపెట్టిన రిజెక్షన్‌క్రింద నిర్బంధంలో వున్న విషయం పాఠకులకు విదితమే.

దరఖాస్తులను అడ్మిట్ చేసుకొనే విషయం రేపు నిర్ణయిస్తారు.

రామదాసు అరెస్టు

నికింద్రాబాద్‌కాగ ప్రజాసమితి అధ్యక్షులు శ్రీయస్. రామదాసును ఈ రోజు ప్రివెంటివ్ డిటెన్షన్ నిబంధనల క్రింద అరెస్టు చేశారు.

రఘురాములు అరెస్టు

పి. ఆర్. పి. సి. సెక్షన్ క్రింద గత మంగళవారం బి. ఎస్. టి యు సి. కార్యదర్శి మంచెర్యాల ప్రజా సమితి నాయకులు శ్రీ రఘురాములును అరెస్టుచేశారు.

మంగళవారం ఉదయం 50 మంది తెలంగాణా ఆందోళనకారులు నాగపూర్ ఎక్స్‌ప్రెస్‌ను అటకాయించగా వారిలోని 20 మందిని అరెస్టుచేశారు.

ప్రధానికి కె. వి. రంగారెడ్డి లేఖ

హైదరాబాద్, జూలై 3

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటును వెంటనే నిర్ణయించవలసిందిగా రాష్ట్రమాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీకె.వి. రంగారెడ్డి నేడు కేంద్రప్రభుత్వాన్ని కోరారు.

ప్రధానికి ఆయన ఒక లేఖవ్రాస్తూ ఈ సమస్యకు విచారణ లేక ఆలస్యాలే యితర సమస్యలలో ముడిపెట్టవద్దని అన్నారు.

రాజమండ్రి జైలులోవున్న నాయకులను తెలంగాణా ప్రాంత జైళ్ళకు గాని యితర ప్రాంతానికిగానీ తరలించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

40 మంది శాసనసభ్యుల మద్దతు

పాట్నా తెలంగాణా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, శాసనమండలి సభ్యులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ఢిల్లీలోని కాంగ్రెసు నాయకులకు ఒక టెలిగ్రాం పంపిస్తూ తెలంగాణాకు చెందిన 74 మంది కాంగ్రెసు శాసన సభ్యులలో 42మంది, ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రపతిపాలన విధించడానికి సుముఖంగా వున్నారని తెలిపారు.

మల్లిఖార్జున్ అరెస్టు

హైదరాబాద్, జూలై 3

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల యూనియన్ ప్రధాన కార్యదర్శి కార్యనిర్వహణ సంఘ అధ్యక్షులు శ్రీ యస్. మల్లిఖార్జున్‌ను నేటిరాత్రి యిక్కడ అరెస్టుచేశారు.

ప్రివెంటివ్ డిటెన్షన్ నిబంధనల అరెస్టు చేయబడిన ఈయన్ను రాజమండ్రి జైలుకు తరలిస్తున్నారు.

పోరాటం కొనసాగిస్తామని శ్రీమతి సదాలక్ష్మి ప్రకటన

హైదరాబాద్, జూలై 3

ప్రత్యేక రాష్ట్రం సాధింపబడేంతవరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణా ప్రజాసమితి తాత్కాలిక అధ్యక్షురాలు శ్రీమతి సదాలక్ష్మి బోర్డు నిర్ణయాలు విన్న తరువాత ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ విభజనను క్రోసివుద్యమం కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించడం దురదృష్టకరమని తెలంగాణా ప్రజాసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ నర్సింగరావు నేడు వర్ణించారు.

కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయం తెలంగాణాప్రజల్లో ఆందోళనను అవకాశాలు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర సాధనకోసం ఎన్ని త్యాగాలకైనా సంసిద్ధంగా వుండేందుకు వారు దృఢనిశ్చయంతో వున్నారని యు. యస్. బ. కి ఆయన తెలిపారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్. నిజలింగప్ప, శ్రీ కామరాజ్ హైదరాబాదు సందర్శనపట్ల వలికంఏమీ చేశారదని ఆయన విమర్శించారు

తెలంగాణా సమస్యపై పార్లమెంటరీబోర్డు తీసుకున్న నిర్ణయం మిక్కిలి అసంతృప్తికరంగా వుందని శ్రీమతి సదాలక్ష్మి చెప్పారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి అడిన రసవత్తర కవిత నాటకంలో అధిష్ఠానవర్గం కావాలని భాగస్వాములైనట్లు కనిపిస్తోందన్నారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేంతవరకు మా పోరాటం కొనసాగుతూనే వుంటుంది. భవిష్యత్తులో సంభవించే పర్యవసానాలకు పూర్తి బాధ్యతను అధిష్ఠాన వర్గమే వహించవలసి వుంటుందని తెలంగాణా ప్రజాసమితితాత్కాలిక అధ్యక్షురాలు శ్రీమతి సదాలక్ష్మి హెచ్చరించారు.

హృదయ శూన్యమైన ప్రకటన అని నరోత్తమరెడ్డి ప్రకటన

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, తెలంగాణా ప్రజాసమితి కార్యనిర్వాహక సభ్యులు శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి బోర్డు నిర్ణయాలు యింకన్న ఉత్తమంగా ఉంటాయని తానెన్నడూ అనుకోలేదన్నారు. ముఖ్యమంత్రి రాజీనామా నిర్ణయం తదుపరి కూడా ఆందోళనలు, నిర్బంధ సత్యాగ్రహం కొనసాగుతూనే వున్నాయనీ, అధిష్ఠాన వర్గం తీసుకొంటున్న యిట్టి హృదయ శూన్యమైన నిర్ణయాలే దేశంలో కాంగ్రెస్ పతనానికి కారణమని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాదు శ్రీయుతులు విజలింగప్ప, కామరాజ్‌ల రాకపైన ఒకగట్టియేదేమీ ఉండబోదని కూడ ఆయన అన్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పడేంతవరకు తెలంగాణా ప్రజాసమితి తన పోరాటాన్ని శాంతియుతంగాను, మరింత ఉధృతంగాను కొనసాగిస్తూందని శ్రీనరోత్తమరెడ్డిచెప్పారు. శ్రీ యు తు లు నూకల రామచంద్రారెడ్డి, జె. పొక్కారావు, నగరంలోవున్న కొందరు మంత్రులూ బోర్డు నిర్ణయంపై వ్యాఖ్యానించటానికి విరాకరించారు.

ముర్రార్జీ ప్రభృతులతో ఆంధ్ర మంత్రుల చర్చలు

న్యూఢిల్లీ, జూలై 3

తెలంగాణా ప్రాంతానికి చెందిన ఇద్దరు మంత్రులతోసహా సలుగురు సభ్యులున్న ఆంధ్ర నాయకుల ప్రతినిధివర్గం యీ రోజు ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్, హోంమంత్రి చవాన్, కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కామరాజ్‌లను కలుసుకొని తెలంగాణా సమస్యపై చర్చలు జరిపింది.

ఈ ప్రతినిధివర్గం నిన్న విజలింగప్పను కలుసుకొన్నది. ప్రత్యేకతెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేయవలసిన, లేక రాష్ట్రపతి పాలన విధించవలసిన అవసరంలేదని ప్రకటించవలసిందిగా అధిష్ఠానవర్గానికి విజ్ఞప్తి చేసింది.

జూలై 6 న రాష్ట్ర శాసనసభ సమావేశం జరిపి, యీ విషయమై అభిప్రాయాలు తెలుసుకొనేంతవరకు బ్రహ్మానందరెడ్డి రాజీనామాపై నిర్ణయాన్ని వాయిదా వేయవలసిందిగా వారు సూచించారు.

ఏ. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ కాసాని వెంకటరత్నంతోపాటు ఈ ప్రతినిధివర్గంలో శ్రీ పి. తిమ్మారెడ్డి, పి పి నరసింహారావు, జి. పి నరసింగరావు వున్నారు.

డా॥ మేల్కోటే చర్చలు

ఇది యిలా వుండగా పార్లమెంటు సభ్యులు డా॥ టి. యస్. మేల్కోటే గూడా హోంమంత్రి చవాన్‌ను కలుసుకొని రామరావు ఎదిస్థితులు సర్దాలు చేయడానికి నీలుగా వెంటనే రాష్ట్రపతిపాలన విధించాలని తెలిపారు.

ప్రతిపక్ష వాయిదా తీర్మానం తిరస్కృతి

ప: బెంగాల్ శాసన సభలో

కలకత్తా, జూలై 3

పశ్చిమ బెంగాల్ శాసనసభలో రాష్ట్ర శాంతి, భద్రతలపరిస్థితిపై కాంగ్రెసు ప్రతిపక్ష నాయకుడు శ్రీ సిద్ధార్థశంకర్‌రాయ్ ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని శాసన సభాధ్యక్షుడు శ్రీనిశదమజుందార్ నేడు తిరస్కరించారు.

అమెరికా కార్పొరేషన్ వంతుకోసం వేచి ఉంది. వివరాలు తెలియవలసివుంది.

విదేశాలలో పశ్చిమబెంగాల్ పరిస్థితిని అమెరికా, సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వాలు ఎలా తీర్చిదిద్దాయని వారు చెప్పారు.

తన స్వప్రయోజనాలకే నష్టం కలిగిస్తున్న పాకిస్తాన్ వైఖరి

న్యూఢిల్లీ, జూలై 3

భారతదేశం పట్ల పిచ్చివేషంతో పాకిస్తాన్ తన ప్రయోజనాలను తనే నష్టం చేసికొంటున్నది. పాకిస్తాన్‌తో వాణిజ్యం పైగల ఒప్పందాన్ని భారతదేశం 1966 మే 1 న ఏకపక్షంగా ఎత్తివేసినా, పాకిస్తాన్ ఆ నిషేధాన్ని కొనసాగించడం వలన కలిగిన నష్టాలు స్పష్టపరిచినవి.

తూర్పు పాకిస్తాన్ ప్రజలు దిగుమతి చేసుకోదగే బొగ్గుపై ఆధారపడవలసివుంది 1965 సంవత్సరం పూర్వం భారతదేశం నుండి దిగుమతి చేసుకున్న బొగ్గు సరకన్నా 250 శాతం ఎక్కువ ధరను ఇప్పుడు బొగ్గుపై చెల్లిస్తున్నారనిఇక్కడి అందినవార్తలు తెలుపుతున్నాయి.

1965 దరిమిలా పాకిస్తాన్‌లో బొగ్గుధరను ప్రతి సంవత్సరం హెచ్చిస్తున్నారు. ఢాకాలో బొగ్గు ధరను టన్ను 1 కి రు. 171.67 లకు గత మార్చిలో తూర్పు పాకిస్తాన్ బొగ్గు కంట్రోలరు పెంచాడు.

దాని పరిణామంగా పాకిస్తాన్ ఈశాన్య రైల్వేలు, తూర్పు పాకిస్తాన్‌లను, విద్యుత్ ఉత్పత్తికేంద్రాలు మరికొన్ని పరిశ్రమలు ఈ సంవత్సరం సు. 65 లక్షల అదనపు వ్యయానికి గురైనవి.

రీరికి తోడు పెరిగిన ధరలు ఎదుర్కొనడానికి విద్యుత్ సరఫరా రేట్లుకూడా పెరిగాయి.

దిగుమతి బొగ్గుపై ఎక్కువ ధర చెల్లించడం, రవాణా చార్జీల పెరుగుదల, దిగుమతి మార్గాల మార్పు వలన బొగ్గు ధర పెరుగుతున్నదని చెప్పబడుతున్నది.

ఇంతధరకు బొగ్గు దిగుమతులు చైనాకే పరిమితమైనవి. ఇప్పుడు పోలెండ్, ఆస్ట్రేలియాల నుండి కూడా దిగుమతి చేసుకుంటున్నారు.

పబ్లిక్ మెన్ బిల్లు ఆమోదానికి గడువు

కేరళ ఎస్. ఎస్. పి. రాష్ట్ర కమిటీ డిమాండ్

కొచ్చిన్, జూలై 4

ఆగస్టు 15 లోగా పబ్లిక్‌మెన్ (ఎంక్వయిరీ) బిల్లు శాసనసభచే ఆమోదింపబడాలని కేరళ ఎస్. ఎస్. పి. రాష్ట్ర కమిటి కొచ్చిజిల్లాకమిటీ తర్వాత అనంతరం గతరాత్రి నిర్ణయించింది.

ఈ బిల్లు ఎరిక్కలను జూలై 30 వ తేదీనాటికి ముగించేందుకు శాసనసభ సెలెక్టు కమిటి నిరంతరంగా సమావేశం కావాలని సూచించింది.

ఆగస్టు 15 నాటికి బిల్లును శాసనసభ ఆమోదించేందుకు నిర్ణయకపోతే చుంచు లన్న వచ్చే అనివార్య లోపాలను నివారించేందుకు పార్టీల శాసనసమ్మతి ప్రాతిపదికతో తాత్కాలికంగా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించింది.

ప్రస్తుతం అధికారంలో వున్న వారి పైనగా లోగడ అధికారంలో వున్నవారి పైనను విచారణ జరిపేందుకు బిల్లులో అవకాశాలు వుండాలని కమిటి కోరింది.

ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర ఎస్. ఎస్. పి. అధ్యక్షులు శ్రీ కరువాడి భారతి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ శ్రీ పి. వీరేంద్రకుమార్ ప్రభృతులు పాల్గొన్నారు.

బిల్లు ఏకగ్రీవంగా ఆమోదింపబడేందుకు సకల ప్రయత్నాలు చేయాలని, మిన్నాటి ప్రాయంగా ఏకార్థాలయినా సవరణ ప్రతిపాదించినచో సభలో ఓటింగుకు పెట్టాలని సమావేశం తెలియచేసింది.

ప్రభుత్వ విభాగాలు, సమన్వయ కమిటీ వ్యవహారాల్లో తలెత్తే వివాదాలకు సంబంధించిన విషయాలపై ఒక ప్రవర్తనా నియమావళిని రూపొందించాలని కమిటీ సూచించింది.

ఇండియన్ సోషలిస్టు పార్టీకి చెందిన మంత్రి కుంజాపై ఎస్. ఎస్ పి చేసిన ఆరోపణలపై సమన్వయ కమిటీ ఎస్. ఎస్. పి. అభిశంసిస్తూ చేసిన తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. ఎందుకనగా యితర మంత్రులపై పార్టీలు పరస్పరం గావించిన ఆరోపణలపై సమన్వయ కమిటీ ఎటువంటి పర్యవసానాలకోలేదని తెలియచేసింది.

3 అమెరికా విమానాలు కూల్చివేత

పాకిస్తాన్‌లాహోర్ వైపు

హాంకాంగ్, జూలై 4

లాహోర్‌మీద సంచరిస్తున్న మూడు అమెరికా విమానాలను పాకిస్తాన్‌లాహోర్ వైపుకు పయనం కూల్చివేసిందని పాకిస్తాన్‌లాహోర్ వార్తా సంస్థ నిన్న ఇక్కడ పేర్కొంది.

గత నెల 14 వ తేదీన సోవియట్ రాష్ట్రంలో పాకిస్తాన్‌లాహోర్ రోడ్ మరమత్తులు జరుగుతుండగా మరొక అమెరికా విమానాన్ని కూల్చివేసింది.

ఇంతవరకూ లాహోర్‌లో 1,142 అమెరికా విమానాలు కూల్చివేయబడ్డాయని వార్తాసంస్థ పేర్కొంది.

కొట్టాయం, జూలై 4

పరిశ్రమలను అభివృద్ధిచేయడానికి వీలుగా యాజమాన్యానికి, కార్మికులకు అంగీకారం మరియే విధానాలను రూపొందించవలసిందిగా రాజకీయ పార్టీల అధ్యక్షులతోవున్న కార్మిక సంఘాలకు కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ నేడు విజ్ఞప్తి చేశారు.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(1956 జీవిత బీమా కార్పొరేషన్ చట్టం క్రింద స్థాపితము)

డివిజనల్ ఆఫీసు - మచిలీపట్టణం.

శ్రీ అరిగె వెంకటేశ్వర్లు జీవితంమీద పై ఆఫీసువారు జారీచేసిన 36308695 నెంబరుగల పాలసీ పోయినది. అందువలన ఈ నేటి నుండి ఒక నెల దినములలోపల ఏ విధమైన అభ్యంతరములు మాకు రానిచో డ్యూప్లికేటు పాలసీ జారీచేయబడును.

(సం.) ఎమ్. రామారావు,
డివిజనల్ మేనేజరు.
మచిలీపట్టణం, 4-7-1969.

ఇందిరాగాంధీ విదేశీ పర్యటనపై చైనా విమర్శ

హాంగ్‌కాంగ్, జూలై 4

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జపాన్, ఇండోనీషియా పర్యటనలు అరెండు దేశాలను చైనా వ్యతిరేక సైనిక కూటమిగా చేయాలన్న రష్యా, అమెరికా ప్రయత్నాలకు సహాయపడుతుందని నవచైనా వార్తాసంస్థ నేడు పేర్కొన్నది.

"ఆసియా దేశాల పట్ల భద్రత" అన్న దుర్మార్గపు పథకాన్ని సోవియట్ రివిజనిస్టులు ప్రతిపాదించిన తదుపరి అంతం లేకుండానే శ్రీమతి ఇందిరాగాంధీ జపాన్, ఇండోనీషియాల పర్యటనకు వెళ్ళారు" అని ఆ ప్రధాన సంస్థ పేర్కొన్నది.

"భారత్, జపాన్, ఇండోనీషియాల అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలతో చైనా వ్యతిరేక సైనిక కూటమి ఏర్పరచడానికి అమెరికా సామ్రాజ్యవాదులు, సోవియట్ రివిజనిస్టుల ఆకాంక్ష మేరకు ఆమె ప్రయత్నాలు జరుపుతున్నారన్నది స్పష్టం" అని ఆ వార్తాసంస్థ పేర్కొన్నది.

ఆర్థిక సహకారం ముసుగుతో విప్లవ ప్రతీఘాతక సైనిక కూటమి పథకాన్ని సమర్థించడానికి శ్రీమతి గాంధీ జపాన్‌లో పిద్దగా ఇచ్చింది వర్తారని తెలిపింది

శ్రీమతి ఇందిరాగాంధీ నడుపుతున్న సోవియట్ రివిజనిస్టుల దుర్మార్గపు ప్రతిపాదనపట్ల ఇండోనీషియా ప్రభుత్వం వ్రగాఢ ఆసక్తి చూపిందని పేర్కొన్నది.

"అమెరికన్ సామ్రాజ్యవాదులు, సోవియట్ రివిజనిస్టుల తోకపుచ్చుక పెడుతున్న భారత్, ఇండోనీషియా అభివృద్ధినిరోధక ప్రభుత్వాలు తమ యజమానులవలె అదే దుర్గతికిపాలవుతాయి" అని ఆ వార్తాసంస్థ ముగించింది.

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌కు గత మంగళవారం జూలై 1 వ తేదీన 59 వ జన్మదినోత్సవం జరుపుకున్నారు.

వైమూర్‌కు 80 సోవియట్ ట్రాక్టర్లు

బెంగుళూరులో ఒప్పందంపై సంతకాలు

బెంగుళూరు, జూలై 3

సోవియట్ యూనియన్ వద్దనుండి 80 ట్రాక్టర్లను కొనడానికి, మైసూరు ప్రభుత్వానికి, సోవియట్ ట్రాక్టరు ఎక్స్‌పోర్టు సంస్థకుమధ్య జరిగిన ఒప్పందంపై నేడు యిక్కడ సంతకాలు జరిగాయి.

మైసూరు ముఖ్య మంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ యీ సందర్భంగా హాజరయ్యారు. ఇందుకు రు. 15 కోట్లు ఖర్చుఅవుతుంది.

ఈ మొత్తం 8 సాంవత్సరిక వాయిదాలలో రూపాయి మూలకం కింద చెల్లించవచ్చును.

భారత్‌లోని సోవియట్ యూనియన్ వాణిజ్య ప్రతినిధి వి. ఐ. స్మిర్నోవ్ ఈ సందర్భంగా హాజరయ్యాడు.

మైసూరు ప్రభుత్వం లోగడ 70 ట్రాక్టర్లు కొంది.

ఈ ట్రాక్టర్లను ఎగుమతిచేసేటప్పుడు దేశం అంతరాన్ను, ఎక్కువ ట్రాక్టర్లు బుల్‌డోజర్లు మైసూరు రాష్ట్రంలో ఖుషీయే మైసూరు ప్రభుత్వం ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

మైసూరు రాష్ట్రంలో అధిక సంఖ్యలోవని చేస్తున్నసోవియట్ బుల్‌డోజర్లు, మూలంగానుతుంగభద్రాలో యు లో సిద్ధపూర్ వద్ద సోవియట్ సహాయంతో కేంద్ర యాంత్రిక క్షేత్రాన్ని నెలకొల్పడంలో మైసూర్ ప్రభుత్వానికి, సోవియట్ యూనియన్‌కు మధ్య మంచి వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి.

వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగంలో మైసూరు రు. 100 బుల్‌డోజర్లు వున్నాయి. వాటిని భూసార పరిరక్షణకు, భూమిలను సరిచేసేందుకు రైతాంగానికి అద్దెకు యిస్తారు.

ఉ. వియత్నాం నిర్ణయంపై లార్డ్ హర్షం

సాయిస్, జూలై 3

మొగ్గుగు అమెరికన్ ఖైదీలను విడిపించడానికి, యితర అమెరికన్ ఖైదీలు తమ సంబంధాల వద్ద నుండి జరుపబడుతున్న స్వీకరించేందుకు అనుమతిస్తూ ఉత్తర వియత్నాం ప్రకటించినందుకు అమెరికా ప్రతినిధి మిస్టర్ కాబట్ లాడ్జి నేడు అభినందనలు తెలిపారు.

అమెరికా ప్రజల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొగ్గుగు ఖైదీలను విడిచి పెడతానని నేను హోచిమిన్‌కు చేసిన విజ్ఞప్తి ఫలితాన్ని, పారిస్‌లో జరుగుతున్న వియత్నాం శాంతిచర్చలలో కాబట్ లాడ్జి ఉదహరించారు.

నేను 24వ సమావేశం - జరుగుతోంది.

అమెరికా ప్రభుత్వం తరఫున ఉత్తర వియత్నాం ప్రభుత్వ నిర్ణయానికి అభినందనలు తెలియజేస్తున్నాను అని లాడ్జి అన్నారు.

అమెరికా కార్పొరాన్ని లావోస్‌కోసం వంపుతోందని పీత్కాంగ్ విప్లవప్రభుత్వ విదేశాంగ మంత్రి గుయెన్‌థిరిన్ మొదలగువారు అమెరికాను విమర్శించారు.

అమెరికా వియత్నాం యుద్ధాన్ని తీవ్రతరం చేస్తోందనీ, విస్తృత ఎదుస్తోందనీ. లావోస్‌లో దేశభక్త శక్తులతో పోరాడేందుకు అమెరికా కార్పొరాన్ని వంపుతోందనీ వారు విమర్శించారు.

విదేశాలలో పశ్చిమబెంగాల్ పరిస్థితిని అమెరికా, సైగాన్ కీలుబొమ్మ ప్రభుత్వాలు ఎలా తీర్చిదిద్దాయని వారు చెప్పారు.

తమిళనాడు బీహార్

శాసనసభ సస్పెన్షన్ రాష్ట్రపతి పాలన

గవర్నర్ సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 3

రాష్ట్ర శాసనసభను సస్పెండ్‌చేయాలనీ, రాష్ట్రపతి పాలన విధించాలని బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో చేసిన సిఫార్సులను కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల ఉపసంఘం నేడు ఆమోదించింది.

కేంద్ర మంత్రివర్గం పై ఉపసంఘ సిఫార్సులు ఆమోదించి అనంతరం రాష్ట్ర శాసనసభను రద్దుచేస్తూ రాష్ట్రపతి పాలన విధిస్తూ ప్రకటిస్తారు.

బీహార్ గవర్నర్ నివేదికను నిశితంగా చేయడానికి సంస్థితులు అనువుగా లేవని మేము నిశ్చయించాము అని అన్నారు.

అయితే బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ ఎ. పి. శర్మ మాజీ ముఖ్యమంత్రి హరిహర్‌సింగ్ రాష్ట్రపతి పాలనను విధించడాన్ని తిరస్కరించినట్లు తెలుస్తున్నది.

గవర్నర్ సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గ ఆమోదం

న్యూఢిల్లీ, జూలై 3

రాష్ట్ర శాసనసభను సస్పెండ్‌చేయాలనీ, రాష్ట్రపతి పాలన విధించాలని బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో చేసిన సిఫార్సులను కేంద్ర మంత్రివర్గ అంతరంగిక వ్యవహారాల ఉపసంఘం నేడు ఆమోదించింది.

కేంద్ర మంత్రివర్గం పై ఉపసంఘ సిఫార్సులు ఆమోదించి అనంతరం రాష్ట్ర శాసనసభను రద్దుచేస్తూ రాష్ట్రపతి పాలన విధిస్తూ ప్రకటిస్తారు.

బీహార్ గవర్నర్ నివేదికను నిశితంగా చేయడానికి సంస్థితులు అనువుగా లేవని మేము నిశ్చయించాము అని అన్నారు.

అయితే బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు శ్రీ ఎ. పి. శర్మ మాజీ ముఖ్యమంత్రి హరిహర్‌సింగ్ రాష్ట్రపతి పాలనను విధించడాన్ని తిరస్కరించినట్లు

నోడెచూడండి
జాయ్‌ముఖర్జీ సమర్పించు
వామసాయ
ఈస్ట్‌మన్‌కలర్

పసికందుల వేసవిలచందులు
శ్రీ గిరిజాగైడ్స్
3,4,5 తరగతులకు
ప్రతిగైడుపందు
అత్యావశ్యకమైనవి!
వదిలి మోపుపై!

కావలెను

నందిగామ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ

నందిగామ, కృష్ణాజిల్లా.

ఇంగ్లీషుతో గురు, లెక్చరు, ఎకనామిక్స్ లలో ఒక్కొక్కదానికిఇద్దరు తెలుగు, పిజిక్స్, కెమిస్ట్రీ, హిస్టరీ, పాలిటిక్స్, కామర్స్ మరియు జాగ్రఫీలో ఒక్కొక్కరు. లెక్చరర్లు: ఇంగ్లీషుకు ట్యూటర్లు మరియు కెమిస్ట్రీలో డిమాన్‌స్ట్రేటరు కావలయును. వ్రతమ లేదా ద్వితీయ తరగతుల పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ హోల్డర్లు (50% ఆపై మార్కులు సంపాదించినవారు) నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. పూర్తి విద్యార్హతలతో పూర్వపు అనుభవము ఏదైనా వున్నచో తెలియపరుస్తూ, వయస్సు మొదలైనవి వివరంగా యిస్తూ, నకలు కాని ఒకటి దిజస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు జాబితి పంపుతూ దిగువ సంతకము దారునికి 18-7-69 లోపు చేరునట్లు పంపవలయును.

అర్హతలుగల అభ్యర్థులందరు 21-7-69న మధ్యాహ్నం గం. 2-00 లకు కళాశాల ఆవరణలో జరుగు ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలయును. ఇంటర్వ్యూ కార్డులు పంపబడవు.

ఎ. సూర్యనారాయణరావు
ప్రెసిడెంటు.

1968 సం॥ వరకు బాలీయి మ్యూజిక్ డైరెక్టర్లు అసోషియేషన్ చే ఉత్తమ సంగీత దర్శకులుగా ఎన్నికైన కల్యాణ్‌జీ ఆనంద్‌జీల, మధురమైన సంగీతం తో
జూలై 10 ఉదయం ఆటతో విడుదల!
కల్యాణ్‌జీ-ఆనంద్, ఆశాభోస్లే కలిసి పాడిన
విజయనిర్మల రాజకుమార్ రాజమండ్రి సరళలు
మహాల్
కళ్యాణ్‌జీ ఆనంద్ దర్శకత్వం, శంకర్ ముఖర్జీ నిర్మాత-మధుమతీయమైన తెలుగు అనువాదం
శ్రీ వెంకటరమణా రిలీజ్
SHORIYA



తెలుగులో
వి. ఐ. లెనిన్ గ్రంథాలు

1. సోవియట్ సోషలిస్టు ప్రజాస్వామ్యం —వి. ఐ. లెనిన్ రు. 1-80
2. మార్క్సు - ఏంగెల్స్ - మార్క్సిజం ,, రు. 2-70
3. మార్క్సిజంయొక్క చారిత్రక అభివృద్ధిలో కొన్ని విశిష్ట లక్షణాలు ,, రు. 0-15
4. రాజ్యాంగ యంత్రం - విప్లవం ,, రు. 0-35
5. సోషలిస్టు భావశాస్త్రము, సంస్కృతి ,, రు. 0-25
6. విప్లవ పదజాలం ,, రు. 1-20
7. లెనిన్‌గురించి ఆత్మబంధువుల స్మృతులు ,, రు. 1-80
8. రాజ్యాంగ యంత్రం ,, రు. 0-10

పోస్టేజి అవసరం — వ్రతులకు:

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, (ఏబీరోడ్) విజయవాడ - 2
విశాలాంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజార్, హైదరాబాద్

ADMARK

తెలంగాణా సమస్యపట్ల కేంద్ర ప్రభుత్వ తాత్సారం

జంటనగరాల్లో సామాన్య ప్రజల దుర్భర పరిస్థితి

(ఐ. పి. ఎ. విలేకరి)

హైదరాబాద్, జూలై 4

తెలంగాణా గందరగోళాన్ని లాభగించేందుకు ఉద్దేశపూర్వకమైన వ్యతిరేకతతో ఉద్యమం చేస్తున్న కేంద్ర కాంగ్రెసు నాయకుల వర్గ మూలంగా జంటనగరాల ప్రజలు విపరీతమైన నిస్సహాయులైపోయారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, తెలంగాణా మంత్రులు రాజీనామా పత్రాలు పడేస్తే బాగుపడుదురని చిగురెత్తిన ఆశలు రాష్ట్రపతి పాలన, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం యేర్పాటు మినహా తెలంగాణా ప్రజలను సంతృప్తి పరచేది ఏదీ వుండదోదని ఢిల్లీలో తెలంగాణా ప్రజా సమితి తాత్కాలిక అధ్యక్షులు చేసిన ప్రకటన వల్ల సమసిపోయాయి.

దాదాపు నాలుగు నెలలనుండి జరుగుతున్న తెలంగాణా ఆందోళనకు పరిష్కార మార్గమేదీ కనబడటం లేదు. ప్రధాని, హోం మంత్రి హైదరాబాదు రాక, మరి రిగా నే ఢిల్లీలో సమస్యా పరిష్కారానికి జరిగిన చర్చలు విఫలమైనందువల్లనూ, ఆదేశాలంతో తెలంగాణా ఆందోళనోద్యమ వల్లనూ సామాన్య మానవుని విరాళకు అవధులు లేకుండా పోయాయి.

రక్షణ ఏర్పాట్లు శూన్యం

వృత్తి, వ్యాపార, ఉద్యోగాలవల్ల యింకా జంట నగరాల్లో నివసిస్తున్న వేలకొలది ఆంధ్ర ప్రాంత ప్రజల రక్షణ ఏర్పాట్లు లేకపోవడంవల్ల కంటిమీద కునుకే యటం లేదు. గత ఆరు నెలలుగా విడిస్తున్న కర్ఫ్యూను అధికారులు అమలుపెట్టటంగానీ, ఆందోళన కారులు లక్ష్యపెట్టటం గానీ జరగుటలేదు. కర్ఫ్యూ అమలు పున్నప్పటికీ వేలకొలది ఊరేగింపులూ, దెబ్బలాటలు అస్తులపై దాడులు జరగటం, పోలీసుల నడుమనలోనే కాల్పులదాడులు నిర్మించడం సర్వసామాన్యమైపోయింది.

ఇందుకు ఉదాహరణగా ఒక పట్టణ విపరీతే సరిపోతుంది. ఒక ఆంధ్ర ప్రాంతీయుడు దుకాణాన్ని ధ్వంసం చేసేదుకు అయిదు గంటలు పట్టింది. ఇంతసేపు విధ్వంసకాండ జరుగుతున్నా పోలీసులు జోక్యం చేసుకున్నా పాపానపోలేదు ఒక ప్రభుత్వ కార్యాలయానికి మాత్రం యిదే గతిపట్టింది. ఆ కార్యాలయ డైరెక్టరు ఫోనులో ఎన్నిసార్లు పోలీసు సహాయం కోరినా వలితం లేకపోయింది.

ధరల పెరుగుదల : సమ్మెలు

గత ఆరునెలలుగా వృత్తులు, వ్యాపారాలు మూలపడిపోయాయి. ఒకరిండు రోజులలోనే కాకుండా ఏ ప్రక్కనుండి ఏమొస్తి వరుసదనే భయంతో మిగతా రోజుల్లో కూడా దుకాణాలు చాలావరకు మూసే వున్నాయి. బందు పిలుపు వల్లనూ, కర్ఫ్యూ విధింపు వల్లనూ, జాగ్ మొదలి వారంలో దుకాణాలు మూసివేసుకోవలసి వచ్చింది.

ఈ పరిస్థితులవల్ల సామాన్యుని ఇబ్బందులు యిబ్బడి ముబ్బడిగా పెరిగిపోయాయి. పట్టణాలలోని బస్సుద్వారా గానీ, రైలు ద్వారాగానీ వచ్చే ప్రయాణీకులకు అవరోధం ఏర్పడింది. కూరగాయలుకూడా కొనుక్కునేందుకు కూడా అవకాశం లభించలేదు. తమ్మాలంగా వస్తువుల కొరత ఏర్పడి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. తరుగు యిచ్చే బందు పిలుపులు, హర్తాళ్ళు మూలంగా కార్మికులు పనుల్లోకి పోలేక పోయారు. కార్మికులు గైర్‌హాజర్ అయిన రోజు మేనేజ్‌మెంటు జీతాల్లో కోత పెట్టింది. కార్మికులు పనులకు రాకపోవడం సర్వసామాన్యమైపోయినందువల్ల అందుకు ప్రతిచర్యగా మేనేజ్‌మెంటు పర్మిట్లను మూసివేసుకున్నది. ఇప్పుడు యిది ఒక పెద్ద సమస్యగా తయారైంది. కొన్ని ఫ్యాక్టరీల కార్మికులు ఈ సమస్యపై సమ్మె కొనసాగిస్తున్నారు.

సామాన్యుని దుర్భరస్థితి

"ఆందోళన వల్ల సామాన్య పౌరుని పూర్తిగా రక్షణలేకుండా పోయింది. ఇకా దుకు వెళ్ళిన మనిషి తిరిగి సురక్షితంగా ఇంటికి వస్తాడనే నమ్మకంలేదు. ఇక పత్రికా విలేకరుల స్థితి యింకా అధ్వాన్నంగా వుంది. కొన్ని సందర్భాల్లో పత్రికా కార్యాలయాలపై కూడా దాడి జరిగింది కొన్ని వార్తలను విడిచిపెట్టినవి కలలో ప్రచురించడంవల్ల సంపాదకవర్గం కూడా దాడులకు గురైంది. వార్తలు సేకరిస్తున్న విలేకరులకు గత ఆరు నెలలుగా బాధ్యతపుల్లో వున్నాడు. భారత పాత్రికేయుల సమస్యా వార్షిక నివేదిక సూచించిన విధంగా విలేకరులు "కర్ఫ్యూ ఇస్తూరెస్సు, చేసుకోవలసిన అవసరముంది.

ఆందోళనవల్ల విద్యార్థులు చదువు దాగా దెబ్బతిన్నది. పాఠశాలలు తమ విద్యలను పంపించాలని తల్లిదండ్రులు చేసినప్రయత్నం తెలంగాణా ఆందోళనవల్ల నిష్ప్రయోజనమైంది. ఇక ఇంటివద్ద ఏమీ పనులు లేనందువల్ల వారుకూడా ఆందోళనలోకి ఈడ్చబడ్డారు.

విద్యా సంస్థలు ఎప్పుడు తెరుస్తారో ఎవరికీ తెలియదు. పరీక్షల సంగతేమిటో అంతుపట్టడం లేదు. ఇదివరకే ఒక సంవత్సరాన్ని నష్టపోయి తమ విద్యల భవిష్యత్తు ఏమిటో తల్లిదండ్రులకు ఆయోమయంగా వుంది.

హైదరాబాద్ - పూరి ఎక్స్‌ప్రెస్ రైళ్ళ పూర్తి ప్రయాణం

జూలై 10 నుండి

హైదరాబాద్, జూలై 2

జూలై 10 నుండి హైదరాబాద్ - పూరీ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు హైదరాబాద్ - పూరీల మధ్య తిరిగి నడుస్తాయని రైల్వే అధికారులు చేసిన పత్రికా ప్రకటన ద్వారా తెలుస్తున్నది.

విజయవాడ - డోర్నకల్లు మధ్య రైల్వే మార్గానికి గండ్లు పడినందున ప్రస్తుతం పూరీ - విజయవాడల మధ్య రైళ్ళు నడుస్తున్నాయి. ప్రస్తుతం హౌరా విజయవాడల మధ్య నడుస్తున్న మద్రాస్ హౌరా ఎక్స్‌ప్రెస్ జూలై 10 నుండి మద్రాసుకు కూడా నడుపుతారు.

సికింద్రాబాద్-భద్రాచలం ప్యాసింజరు బండి మోనాడు లెవెల్ క్రాసింగ్ గేటు వద్ద 20 నిమిషాల సేపు నిలిపివేయుండింది. తెలంగాణా ఆందోళన కారులు గేటు మన్‌ను నిర్బంధించారు. సిగ్నల్ తీగెలు త్రెంచి, సిగ్నల్ గాజు పరికరాలను పగలగొట్టారు.

హనన్‌వర్తి రోడ్డువద్ద ఒక డీజెల్ గూడ్సు బండిని వారు గం. 1.45 నిమిషాల అటకాయించారు. తరువాత, పోలీసులు యీ 45 మంది ఆందోళన కారులను చెదరగొట్టారు.

సికింద్రాబాద్-కాజీపేట రైలులో పెంగ వల్లి స్టేషన్‌వద్ద 335 నాగపూర్ - హైదరాబాద్ పాసింజరునిన్న గం. 1.24 నిమిషాల పాటు ఆపివేయుండింది. దాదాపు 40 మంది విద్యార్థులు రైల్వే మార్గానికి అడ్డంగా పడుకున్నందున రైలు నిలిపివేయవలసి వచ్చింది.

అపోలో 11-కు తుది సన్నాహాలు

కేప్‌కెన్నెడీ (ఫ్లోరిడా), జూలై 4

చంద్రునిపైకి దిగే అపోలో-11 అంతరిక్ష నౌకను ఈ నెల 10 వ తేదీ సాయంత్రం అనుసరిస్తున్న ప్రకారం తుదిసన్నాహాలు పూర్తి అవుతాయని నాసా కేంద్రం నిన్న రాత్రి యిక్కడ ప్రకటించింది.

వాతావరణం ఒకసారి నడకడతో కొన్ని లోపాలు జరుగుతాయి. స్టీరింగ్ వ్యవస్థలో ఒకదాన్ని బదులుపడింది. జూలై 16 వ తేదీన అపోలో-11 ను చంద్రుడిపైకి అంతరిక్షంలోకి పంపేలోగా ఈ తప్పు నవరించబడుతుందని నాసా ప్రకటించింది

మొగ్గురు అంతరిక్ష యాత్రికులు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్, మైకేల్. వ్యోమగామి దుస్తులు ధరించారు.

ముల్కుగుత్తాలూకాలో కేంద్ర రిజర్వు పోలీసు హింసాకాండ

వరంగల్, జూలై 4

నక్సలైట్ల అణచే మిషతో స్థానిక జమీందారులు నిర్దేశించినప్రకారం ముల్కుగు తాలూకాలో కేంద్రరిజర్వుపోలీసులు విచక్షణా రహితంగా అరెస్టులు, హింసలు సాగిస్తున్నారు.

గతనెల 21 వ తేదీన శ్రీ కోడాలి నాగేశ్వరరావును ఆయన యింటిలోనే కొట్టారు. శ్రీ యార్లగడ్డ భాస్కరరావు, శ్రీ తె. నాగేశ్వరరావు, శ్రీ రోశయ్యలను అరెస్టుచేశారు. వీరిని విపరీతంగా బాది మరునటిరోజు నదిని పెట్టారు. వీరికి దక్షిణమధ్యమైన తర్కంతో ఏమీ సంబంధంలేదు. భారత కమ్యూనిస్టు పార్టీకి చెందిన మరో 64 మంది కొరకు గాలింపు జరుగుతున్నది. వీరు చేసిన నేరం భూస్వాములకు లొంగక పోవడమే. గత ఏప్రిల్ ఈ ప్రాంతంలో పర్యటన గావించిన శ్రీయుతులు సంతోష్ చక్రవర్తి (రాజన సమ్మేళన) బప్పాక్రిష్ణ (సూచీకాసనసమ్మేళన) లక్ష్మీనర్సయ్య (ఏమీసు, నాగారం సమితి అధ్యక్షులు) మొదలగు బయ నాయకులకు వీరు రాతపూర్వకమైన కనూనణ చెప్పుకోలేకపోయారు.

తాలూకాలో కేంద్ర రిజర్వు పోలీసు వీరర కృత్యాలను ఆపివేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దాడులకు గురైన వారు పోలీసు సూచనలు పెడెంటుకు మెమోరాండం సమర్పించినట్లు తెలియవచ్చింది.

అలీన విధానమే తమ ధ్యేయమని సుహార్తో ప్రకటన

జకార్తా, జూలై 4

అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ తమ దేశంలో ఆరుపనున్న వ్యక్తిగతపర్యటన తమ అలీన విధానానికి దెబ్బతగలదని ఇండోనేషియా అధ్యక్షుడు సుహార్తో నిన్న యిక్కడ చెప్పారు.

భారత ప్రధానితోనున్న భారతదేశ విలేకరుల ప్రశ్నకు జవాబుగా ఆయన పైవిధంగా అన్నారు.

ఈమధ్యకాలము నిక్సన్ ఇండోనేషియా, భారత దేశాలలో పర్యటిస్తున్నారు.

నిక్సన్ పర్యటన జరిపినా జరపకపోయినా ఇండోనేషియా ఎదేశంగ విధానం మారదని చెప్పారు.

ఇండోనేషియా రక్షణ కృషిని విస్తరిస్తూ, దుష్ప్రచారమును ప్రతిఘటించడానికి, మాతృభూమిని రక్షించుకోనేందుకు తమ ప్రజలెప్పుడూ సంసిద్ధులుగా వుండాలని ప్రభుత్వం కోరుతున్నదని అన్నారు.

కర్నూలుజిల్లాలోని కర్నూలు, నంది కొట్కూరు, గిద్దలూరు, కోయిల్‌కుంట్ల, ఆలూరు, ఎమ్మిగనూరులలో జూనియర్ కాలేజీలు తెరుస్తారని తెలియవచ్చింది.

* * *

పశ్చిమబెంగాల్ సెకండరీ విద్యాబోర్డు అధ్యక్షులు శ్రీ మల్లిక్ ఈనెల 8 వ తేదీ రాజీనామా చేశారు.

అపోలో 11-కు తుది సన్నాహాలు

కేప్‌కెన్నెడీ (ఫ్లోరిడా), జూలై 4

చంద్రునిపైకి దిగే అపోలో-11 అంతరిక్ష నౌకను ఈ నెల 10 వ తేదీ సాయంత్రం అనుసరిస్తున్న ప్రకారం తుదిసన్నాహాలు పూర్తి అవుతాయని నాసా కేంద్రం నిన్న రాత్రి యిక్కడ ప్రకటించింది.

వాతావరణం ఒకసారి నడకడతో కొన్ని లోపాలు జరుగుతాయి. స్టీరింగ్ వ్యవస్థలో ఒకదాన్ని బదులుపడింది. జూలై 16 వ తేదీన అపోలో-11 ను చంద్రుడిపైకి అంతరిక్షంలోకి పంపేలోగా ఈ తప్పు నవరించబడుతుందని నాసా ప్రకటించింది

మొగ్గురు అంతరిక్ష యాత్రికులు నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, ఎడ్విన్ ఆల్డ్రిన్, మైకేల్. వ్యోమగామి దుస్తులు ధరించారు.

బందరురోడ్‌పై కారు-రెండు రిక్షాలు ఢీ

5 గురికి గాయాలు

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, జూలై 4

విజయవాడ బందరురోడ్‌పై మున్సిపల్ గెస్ట్‌హౌస్‌వద్ద నేటి తెల్లవారుజామున జరిగిన రోడ్ ప్రమాదంలో అయిదుగురు వ్యక్తులు గాయపడ్డారని తెలుస్తున్నది. కడపకు నుండి వస్తున్న ఒక టాక్సీ, కొత్త పేట నుండి వస్తున్న రెండురిక్షాలు ఢీకొనగా ఇద్దరు రిక్షా కార్మికులు. ఆ రిక్షాలలోని ముగ్గురు మహిళలు గాయపడ్డట్లు తెలుస్తున్నది. ఒకరిక్షాలో గర్భిణి స్త్రీ కూడా ఉన్నట్లు తెలుస్తున్నది. అ స్త్రీ అమెరికన్ ఆస్పత్రిలో చేర్చేందుకు బయలుదేరగా, దారిలో ఈ ప్రమాదం జరిగింది.

గాయపడినవారిలో ఇద్దరు మహిళల్ని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చినట్లుఆస్పత్రివర్గాలు తెలియపరిచారు. ఆస్పత్రిలో చేరిన వారిలో వీరమ్మ అనే 60 సంవత్సరాల ముదుసలి. పాపాయమ్మ అనే 20 సంవత్సరాల గర్భిణీస్త్రీ ఉన్నారు. వారికి స్వల్ప గాయాలే తగిలాయని ప్రమాద పరిస్థితి లేదనీకూడా ఆస్పత్రివర్గాలు తెలియజేశాయి.

పాపాయమ్మ వీరమ్మకోడలు. కొద్దిగా గాయపడిన మూడవ మహిళ పేరు వరాలమ్మ అని తెలుస్తున్నది.

విజయవాడ 4 వ టౌన్ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ హరినారాయణగారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నారు.

విజయవాడలో ఇటీవల రోడ్ ప్రమాదాలు చాలా హెచ్చయినట్లుగా కనిపిస్తున్నాయి. ఎప్పుడే ప్రమాదం ముంచుకొస్తుందో ఎవరికీ తెలియదు. అధికారులు తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రాష్ట్రపతి పదవికి జయప్రకాశ్ పోటీ?

కొచ్చిన్, జూలై 3

రాష్ట్రపతి స్థానానికి జరిగే ఎన్నికలో కాంగ్రెసేతర పార్టీల అభ్యర్థిగా సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ నాయకత్వం అమోదించిందనూ ఉద్దేశిస్తున్నారని యస్. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జిఫెర్నాండెజ్ ఎం. పి. నేడు యిక్కడ జరిగిన వార్తాగోష్ఠిలో చెప్పారు.

ఈ సందర్భంగా జాతీ జయప్రకాశ్‌తో చర్చలు జరిపినట్లు. ఇతర కాంగ్రెసేతర పార్టీలుకూడా జయప్రకాశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నిస్తామనీ ఆశిస్తున్నట్లు ఫెర్నాండెజ్ తెలిపారు.

భారత్‌లో సోవియట్ సైనిక స్థావరాలవార్త అబద్ధం

—ప్రధాని ఇందిరాగాంధీ స్పష్టీకరణ

మెడాన్, (ఉత్తర సుమత్రా) జూలై 4

సోవియట్ యూనియన్‌కు ఏ విధమైన సైనిక స్థావరాలను భారతదేశం ఇవ్వలేదని, ఇస్తామని తాను ప్రతిపాదించలేదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆమె స్వదేశం బయలుదేరేముందుగా ఏర్పాటైన వార్తా గోష్ఠిలో ప్రశ్నలకు జవాబిస్తూ, "ఇది పూర్తిగా తప్పుల తడక ఈ మాటకు ఆధారంలేదు" అని అన్నారు.

అండమాన్ దీవులను తన సైనిక స్థావరాలకు ఇవ్వవలసిందిగా సోవియట్ కోరినట్లు, భారత ప్రధాని ఇంతవరకు దానిని వ్యతిరేకిస్తున్నట్లు అమెరికా ఒక సీనియర్ అధికారి ప్రచారంలో పెట్టిన విషయం పాఠకులకు విదితమే.

ఆసియా ఆర్థిక సహకారం

ఆసియా దేశాల ఆర్థిక సహకారం గురించిన సోవియట్ ప్రతిపాదన లక్ష్యం సైనిక సహకారం కాదనీ ఆ ప్రతిపాదనను భారతదేశం బలపరుస్తుందని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న బాంగ్‌కాక్‌లో చెప్పారు.

జపాన్, ఇండోనేషియా పర్యటనలను ముగించుకొని స్వదేశం వస్తూ శ్రీమతి గాంధీ బాంగ్‌కాక్‌లో రెండు గంటలపాటు ఆగారు.

ఆసియాలో ఆర్థిక పటిష్టతను పాదించడానికి అటువంటి సమష్టి ఆర్థిక సహకారంలో చైనాతో సహా అన్ని ఆసియాదేశాలకు భాగస్వామ్యం వుండుందని ఆమె అన్నారు.

ఏ విధమైన సైనిక కూటములను భారత దేశం ఎన్నడూ బలపరచదని ఆమె చెప్పారు.

ఆసియా దేశాలన్నింటికీ ఒకే విధమైన ఆర్థిక సమస్యలున్నాయని మన మంతా ఆర్థికంగా కలిసి కృషిచేయాలన్నారు.

భారత్ - జపాన్‌ల సహకారం పెరుగుదల గురించి తనకు ఉన్నతమైన ఆశాభావం వుందన్నారు.

ఆగ్నేయాసియా దేశాల అసోసియేషన్ ఇప్పటికన్నా మరింత విస్తృతంగా వుండాలన్న భారత ప్రభుత్వ అభిప్రాయాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ పునరుద్ఘాటించారు.

బదు రాజ్యాల ఆసంతుష్టి చాలా పరిమితమైనదని వ్యాఖ్యానించారు.

విశాల ప్రాతిపదికగల సంస్థలను భారత దేశం ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.

తన జపాన్ పర్యటన జయప్రదమైందని సన్నిహిత వాణిజ్య ఆర్థిక సంబంధాలను వృద్ధిచేసుకొనే విధానాన్ని తమ దేశం అనుసరిస్తుందన్నారు.

అధ్యక్షుడు సుహార్తోతో తను జరిపిన చర్చలు పర్యవసానంగా సహకారం ఏర్పాటు రంగాలకు వ్యాప్తిచెందిందన్న ప్రశ్నకు జవాబిస్తూ, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సహకారం ఏర్పరచేయబడుతుందన్నారు.

పాలం విమానాశ్రయంలో

తాను జపాన్ నాయకులతో జరిపిన చర్చల్లో ఆసియా భద్రత సమస్య చర్చకు వచ్చిందని నేటి సాయంత్రం పాలం విమానాశ్రయంలో ప్రధాని చెప్పారు

బ్రిటన్, అమెరికా నేతల ఉపసంహరణ తరువాత ఆసియా భవిష్యత్ గురించి జపాన్, భారతదేశాల వైఖరులో ఏమైనా మార్పు వచ్చిందా అన్న ప్రశ్నకు ఆమె జవాబిస్తూ, జరగబోయే పరిస్థితి గురించి మనం వాస్తవంగా చేయి చూడాలన్నారు.

మద్రాస్ సినిమా సంఘం
ఉత్తమ నటీమణి బిరుదులు-1968

సౌకార్ జానకి
ఉత్తమ నటీమణి,
(తమిళం)



జమున
ఉత్తమ నటీమణి,
(తెలుగు)

అభినందనలు

శారద
ఉత్తమ నటీమణి
(మలయాళం)



కల్పన
ఉత్తమ నటీమణి,
(కన్నడ)

లక్స్ టాయ్‌లెట్ సబ్బు నిర్మాతలు సమర్పించుచున్నారు



మీ అందాలు మీ లేకనుగొనండి...
సబ్బులలో
శ్రీమంత శృంగార
తిలకం లక్స్

లింటాస్-LTS, 269-172 IL
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

విశాలాంధ్ర విశాల సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు. ఎడిటర్: వేమూరివారి శ్రీకృష్ణ. ముద్రణ: సంతంత్ర ఆంధ్ర ప్రింటర్స్, విజయవాడ-2